# ప్రజా తపన

prajathapana.com

*News that matters*




సత్యం, పవిత్రత,నిస్వార్థం, భూనభోంతరాల్లోని ఏ శక్తీ ఈ సుగుణములతోజాజ్వల్యమానం గా ప్రకాశించే వారి నీడనైనా తాకలేదు. విశ్వమంతా ఒక్కటై ఎదిరించినా వారు ప్రతిఘటించగలరు.

- స్వామి వివేకానంద


సంపుటి :01 సంచిక: 122 మంగళవారం 27 జూన్ 2023 మిరియాల. మంజునాథ ఆధ్వర్యంలో పేజీలు :08 ధర :05/-


# ప్రధాని మోడీకి ఘన స్వాగతం....

**ప్రజా తపన ,న్యూఢిల్లీ:**



ఆరు రోజుల అమెరికా, ఈజిప్టు పర్యటన అనంతరం ప్రధాని నరేంద్ర మోదీ భారత్‌కు చేరుకున్నారు. పర్యటనలో భాగంగా పలు కీలక ఒప్పందాలపై సంతకాలు జరిగాయి. ఢిల్లీ విమానాశ్రయంలో ఆయనకు కేంద్ర విదేశాంగ శాఖ సహాయ మంత్రి మీనాకాశీ లేఖి, బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా స్వాగతం పలికారు. ఢిల్లీకి చెందిన బీజేపీ నేతలు, పార్టీ ఎంపీలు హర్ష వర్ధన్, హన్స్ రాజ్ హన్స్, గౌతమ్ గంభీర్ కూడా ప్రధానికి స్వాగతం పలికేందుకు వచ్చారు. ప్రధాని మోదీ వచ్చీ రాగానే.. దేశంలో ఏం జరుగుతోందంటూ జేపీ నడ్డాను ప్రశ్నించినట్లు అక్కడకు వెళ్లిన పార్టీ నాయకులు తెలిపారు. "దేశంలో ఏం జరుగుతోందని ప్రధాని మోదీ జేపీ నడ్డాను అడిగారు. దీనిపై స్పందించిన నడ్డా.. తొమ్మిదేళ్ల బీజేపీ పాలనలో సాధించిన అభివృద్ధి గురించి వివరిస్తూ నేతలంతా ప్రజలకు దగ్గర అవుతున్నారని చెప్పారు. అలాగే ప్రధాని మోదీ పాలనలో ప్రజలు చాలా సంతోషంగా ఉన్నారని జేపీ నడ్డా వివరించారు." – బీజేపీ ఎంపీ మనోజ్ తివారీమరో బీజేపీ ఎంపీ పర్వేశ్ వర్మ మాట్లాడుతూ.. పార్టీ ప్రజావాణి కార్యక్రమం ఎలా కొనసాగుతోందని ప్రధాని మోదీ అడిగారని.. అందుకు తాము సమాధానాలు కూడా చెప్పామని వివరించారు.ప్రధాని నరేంద్ర మోదీ జూన్ 20వ తేదీన అమెరికా పర్యటనకు బయలుదేరి.. న్యూయార్క్‌లో జూన్ 21వ తేదీన 9వ అంతర్జాతీయ యోగా దినోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు. యూఎన్ ప్రధాన కార్యాలయంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆ తర్వాత అమెరికా అధ్యక్షుడు జో బిడెన్.. వైట్ హౌస్ వద్ద ఘన స్వాగతం పలికారు. ఈ ఇద్దరు దేశాధినేతలు గురువారం రోజు చారిత్రాత్మక శిఖరాగ్ర సమావేశాన్ని నిర్వహించారు. ఆ తర్వాత కాంగ్రెస్‌ను ఉద్దేశించి ప్రధాని మోదీ ప్రసంగించారు. అనంతరం అమెరికా అధ్యక్షుడు..

02


# గగన్ యాన్ కు ఇస్రో ఏర్పాట్లు

**ప్రజా తపన ,నెల్లూరు** :



ఇస్రో మరో చరిత్రాత్మక ప్రయోగానికి సిద్ధమవుతోంది. తొలిసారి మానవసహిత అంతరిక్ష యాత్ర గగన్‌యాన్‌కు అన్ని ఏర్పాట్లు చేస్తోంది. ఈ ఏడాది ఆగస్టు చివరి నాటికి అబార్ట్ మిషన్ నిర్వహించనుంది. ఇస్రో ఛైర్మన్ సోమనాథ్ వెల్లడించారు. శ్రీహరికోట వద్ద టెస్ట్ వెహికిల్ సిద్ధంగా ఉందని స్పష్టం చేశారు. క్రూ మోడల్, క్రూ ఎస్కేప్ సిస్టమ్ అసెంబ్లింగ్ పనులు ఇప్పటికే మొదలయ్యాయని వివరించారు. గగన్‌యాన్ యాత్రకు అబార్ట్ మిషన్ చాలా కీలకం. ఇందుకోసం మేం ప్రత్యేకంగా ఓ రాకెట్ తయారు చేశాం. అదే పరీక్షా వాహన్. ప్రస్తుతానికి ఇది శ్రీహరికోటలో ఉంది. క్రూ మోడల్, క్రూ ఎస్కేప్ సిస్టమ్‌ని దీనికి అసెంబుల్ చేస్తున్నారు. ఈ నెలాఖరికి ఫంక్షనల్ టెస్టింగ్‌కి అది రెడీ అయిపోతుంది. వైబ్రేషన్ టెస్టింగ్ కూడా చేస్తాం. ఆగస్టు నెలాఖరుకి అబార్టెడ్ మిషన్‌ని లాంఛ్ చేస్తాం. ఆ తరవాత

02



# కేదార్‌నాథ్ యాత్రకు తాత్కలిక బ్రేక్

**ప్రజా తపన ,డెహ్రాడూన్:**

ఉత్తరఖాండ్‌లో కేదార్‌నాథ్ యాత్ర గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. ప్రతి ఏడాది ఎంతో మంది భక్తులు అక్కడికి వెళ్లి దర్శించుకోవాలనుకుంటున్నారు. అయితే ఈ ఏడాది ఇటీవలే ఈ యాత్ర మొదలైంది. అయితే ప్రస్తుతం అక్కడ భారీ వర్షాలు కురుస్తున్నాయి. రాబోయే 3 రోజుల పాటు కూడా భారీ వర్షాల తీవ్రత ఎక్కువయ్యే అవకాశం ఉందని వాతావరణశాఖ అధికారులు హెచ్చరించారు. ఈ క్రమంలో ఉత్తరఖాండ్ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ప్రస్తుతం కొనసాగుతున్న కేదార్‌నాథ్ యాత్రను తాత్కలికంగా నిలిపివేసింది. మళ్లీ ఉత్తర్వులు జారీ చేసేవరకు యాత్రకు వచ్చేవారని ఎవరిని కూడా అనుమించవద్దని సీఎం పుష్కర్ సింగ్ ధామి ఆదేశించారు.అయితే ఇప్పటికే కేదార్‌నాథ్ యాత్రకు బయలుదేరుతున్న యాత్రికులను అధికారులు సోన్‌ప్రయాగ ప్రాంతం వద్దే అడ్డుకున్నారు. అలాగే

02

# వైఎస్సార్ లా నేస్తం విడుదల



**ప్రజా తపన ,అమరావతి**

వైఎస్సార్ లా నేస్తం పథకం ఇలాంటి ఆలోచన దేశంలో ఏ రాష్ట్రంలో లేదని, కేవలం మన రాష్ట్రంలో మాత్రమే జరుగుతుందని సీఎం జగన్ పేర్కొన్నారు. అడ్వకేట్లకు అన్నిరకాలుగా మంచి జరగాలనే ఉద్దేశంతో రూ. 100 కోట్లతో

02

# కేసీఆర్ తో పెట్టుకున్న ఏ నాయకుడు బాగుపడలేదు

**ప్రజా తపన ,హైదరాబాద్:**




బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా తెలంగాణ పర్యటనలో చేసిన వ్యాఖ్యలపై మంత్రి కేటీఆర్ తీవ్ర స్థాయిలో బదులిచ్చారు. నాగర్ కర్నూల్ సభలో పాల్గొనేందుకు వచ్చిన నడ్డా ఆ సందర్భంగా ఇష్టారీతిన మాట్లాడారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కేసీఆర్ జైల్లో పెడతామని, ధరణి వ్యవస్థను తీసేస్తామని చెప్పారని కేటీఆర్ గుర్తు చేశారు. గత కొన్నేళ్లలో కేసీఆర్ తో పెట్టుకున్న ఏ నాయకుడు బాగుపడినట్లు లేదని తేల్చి చెప్పారు. సోమవారంఉప్పల్ కూడలిలో నిర్మించిన స్కై వాక్ ను మంత్రి కేటీఆర్ ప్రారంభించారు. సీఎం కేసీఆర్‌పై చేసిన వ్యాఖ్యలపై కేటీఆర్ తీవ్రంగా స్పందించారు. ఉప్పల్ స్కై వాక్ ను ప్రారంభించిన అనంతరం మంత్రి కేటీఆర్ మాట్లాడుతూ.. కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ అందిస్తున్నందుకు కేసీఆర్ ను జైలులో పెట్టాలా అని ప్రశ్నించారు. కేసీఆర్ కిట్లు, రెండు పడక గదుల ఇల్లు

02

# 30 వేల కియా కరెన్స్ కార్ల రీకాల్




**ప్రజా తపన ,న్యూఢిల్లీ:**

ప్రముఖ ఆటోమొబైల్ సంస్థ కియా ఇండియా భారీ సంఖ్యలో కరెన్స్ మోడల్ కార్లను రీకాల్ చేస్తోంది. సాఫ్ట్‌వేర్ అప్‌డేట్ కోసం 30,297 కార్లను వెనక్కి పిలుస్తున్నట్లు తెలిపింది. 2022 సెప్టెంబర్ నుంచి 2023 ఫిబ్రవరి మధ్య తయారైన

02

# బండెనక బండి కట్టి...

## 750 కార్లతో.. మహారాష్ట్రకు పయనమైన సీఎం కేసీఆర్..

**ప్రజా తపన ,హైదరాబాద్:**

5 వందల కార్లు.. 2వేల మంది ప్రజాప్రతినిధులు.. భారీ కాన్వాయ్‌తో సీఎం కేసీఆర్ రోడ్డు మార్గాన ప్రగతి భవన్ టూ మహారాష్ట్రకు బయలుదేరారు. సీఎం కేసీఆర్ వెంట బీఆర్ఎస్ ముఖ్యనేతలు, ప్రజాప్రతినిధులు సైతం మహారాష్ట్ర టూర్‌కు వెళ్తున్నారు. ప్రగతిభవన్ నుంచి



02

# ఘనంగా అంతర్జాతీయ మాదకద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం

**ప్రజా తపన , గుత్తి :**

పట్టణంలో సోమవారం ప్రభుత్వ వైద్యశాల, హాండ్స్ సంస్థ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మార్గద్రవ్యాల వ్యతిరేక దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు . అనంతరం ప్రభుత్వ వైద్యశాల నుండి ఎన్టీఆర్ కూడలి వరకు హ్యాండ్స్ స్వచ్ఛంద సంస్థ నిర్వాహకులు రమేష్ వారి బృందం, ప్రభుత్వ వైద్యశాల సిబ్బంది, డాక్టర్లు విష్ణుమూర్తి, హ్యాండ్స్ సంస్థ ప్రాజెక్టు డైరెక్టర్ రమణ, ఎస్సై రామకృష్ణారెడ్డి ర్యాలీని నిర్వహించారు. ఈ కార్యక్రమము ముఖ్యంగా ఉద్దేశించి డాక్టర్లు, స్వచ్ఛంద సేవ సంస్థ మేనేజర్ రమేష్ మాట్లాడుతూ కళంకం మరియు వివక్షను ఆపాలి , నివారణను బలోపేతం చేయండి

ప్రపంచ మాదకద్రవ్యాల సమస్య ప్రపంచవ్యాప్తంగా మిలియన్ల మంది ప్రజలను ప్రభావితం చేసే సంక్లిష్ట సమస్య,మాదకద్రవ్యాలను ఉపయోగించే చాలా మంది వ్యక్తులు కళంకం మరియు వివక్షను ఎదుర్కొంటారు, ఇది వారి శారీరక మరియు మానసిక ఆరోగ్యానికి మరింత హాని కలిగిస్తుంది. అవసరమైన సహాయాన్ని పొందకుండా నిరోధించవచ్చు. యునైటెడ్ నేషన్స్ ఆఫీస్ ఆన్ డ్రగ్స్ అండ్ క్రైమ్ ( యూ ఎన్ ఓ డి సి ) మానవ హక్కులు, కరుణ, సాక్ష్యం-ఆధారిత పద్ధతులపై దృష్టి సారించి, ఔషధ విధానాలకు ప్రజల-కేంద్రీకృత విధానాన్ని తీసుకోవడం యొక్క ప్రాముఖ్యతను వివరిస్తూ ఎన్టీఆర్ విగ్రహం కూడలి వద్ద ప్రతిజ్ఞ చేయించారు .ఈ కార్యక్రమంలో ఎస్సై రామకృష్ణారెడ్డి హాండ్స్ స్వచ్ఛంద ప్రాజెక్టు మేనేజర్ రమేష్, సిబ్బంది, ప్రభుత్వ వైద్యశాల సిబ్బంది ,తదితరులు పాల్గొన్నారు.



# గగన్ యాన్ కు ఇస్రో ఏర్పాట్లు

(మొదటిపేజీ తరువాయి)

విభిన్న అబార్ట్ కండీషన్లలో మిషన్‌ని రిపీట్ చేస్తాం"త్వరలోనే మానవరహిత మిషన్‌ని కూడా నిర్వహిస్తామని సోమనాథ్ వెల్లడించారు. దాన్ని కక్ష్యలోకి ప్రవేశ పెట్టిన తరవాత తిరిగి ఇక్కడ ల్యాండ్ అవ్వాలని అన్నారు. అయితే...ప్రస్తుతం మానవసహిత మిషన్‌కి మాత్రం చాలా సవాళు న్నాయని చెప్పారు. "గగన్‌యాన్ ప్రాజెక్ట్‌లో క్రూ మెంబర్స్ సేఫ్టీ అనేదే చాలా కీలకమైన విషయం. అదే పెద్ద సవాలు కూడా. ఇందుకోసమే మేం చాలా జాగ్రత్తలు తీసుకుంటున్నాం. క్రూ ఎస్కేప్ సిస్టమ్ డెవలప్ చేశాం. ఎమర్జెన్సీలో రాకెట్‌లోని వాళ్లు సేఫ్‌గా బయటకు రావడానికి వీలవుతుంది. ఇలాంటి పరిస్థితి వచ్చినప్పుడు వెంటనే సిస్టమ్ అలెర్ట్ చేస్తుంది. ప్రపల్షన్ సిస్టమ్‌కి సిగ్నల్స్ అందుతాయి. క్రూ వెంటనే అక్కడి నుంచి బయటకు వచ్చేందుకు ఏర్పాట్లు ఉంటాయి. ఈ సిస్టమ్ పక్కాగా పని చేస్తుందా లేదా అన్నది టెస్ట్ చేయాలి. అన్నింటికీ ప్రిపేర్ అయిన తరవాతే మిషన్ మొదలు పెడతాం"ఇస్రో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన చంద్రయాన్-3 ప్రయోగానికి సంబంధించి ఏర్పాట్లు చురుగ్గా సాగుతున్నాయి. ల్యాండర్, రోవర్, ఉపగ్రహానికి సంబంధించిన ఫొటోలను ఇస్రో ఇటీవలే విడుల చేసింది. జులై-12న ఈ ప్రయోగం చేపట్టాల్సి ఉంది. ఉమ్మడి నెల్లూరు జిల్లా శ్రీహరికోటలోని సతీష్ ధావన్ అంతరిక్ష కేంద్రం నుండి జులై-12న చంద్రయాన్-3 మిషన్ ప్రయోగిస్తారు. జియోసింక్రనస్ శాటిలైట్ లాంచ్ వెహికల్ ఊాఒ౦- ఓ౧ ఎ౦ఎ నుండి చంద్రయాన్-3 మిషన్ ను అంతరిక్షంలోకి ప్రయోగిస్తారు. భూమిపై కాకుండా మరో ప్రదేశంలో తన వాహనాన్ని సాఫ్ట్ ల్యాండింగ్ చేసే సామర్థ్యాన్ని పొందడమే ఈ మిషన్ ఉద్దేశం. చంద్రయాన్-3లో స్వదేశీ ల్యాండర్ మాడ్యూల్ , ప్రొపల్షన్ మాడ్యూల్ తో పాటు రోవర్ ఉంటాయి. ఇది గ్రహాంతర మిషన్ లకు అవసరమైన కొత్త సాంకేతికతలను అభివృద్ధి చేస్తుంది. ల్యాండర్ మాడ్యూల్ కు నిర్ణీత ప్రదేశంలో రోవర్ ను సాఫ్ట్ ల్యాండింగ్ చేసే సామర్థ్యం ఉంటుంది.

# ప్రధాని మోడీకి ఘన స్వాగతం....

(మొదటిపేజీ తరువాయి)

గౌరవార్థం జో బిడెన్ వైట్ హౌస్‌లో డిన్నర్‌ను ఏర్పాటు చేశారు. ఈక్రమంలోనే అమెరికా అధ్యక్షుడు జో బైడెన్‌తో కలిసి డిన్నర్ చేశారు. అమెరికా ఫస్ట్ లేడీ జిల్ బైడెన్ కూడా మోదీకి ఆతిథ్యం ఇచ్చారు. దాదాపు 400 మంది అతిథులు ఈ విందులో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో బైడెన్, మోదీ చాలా జోవియల్‌గా కనిపించారు. మోదీపై బైడెన్ ఓ జోక్ వేశారు. అది విని ప్రధాని మోదీ పగలబడి నవ్వారు. ఆల్కహాల్ తీసుకోకుండానే మోదీ డిన్నర్ ముగించేశారంటూ బైడెన్ అన్న మాటకు మోదీ గట్టిగా నవ్వారు. అంతే కాదు. తమ ఇద్దరికీ ఈ అలవాటు లేదని చెప్పారు. వీరిద్దరి భేటీలో రక్షణ, అంతరిక్షం, వాణిజ్యం వంటి కీలక రంగాల్లో సహకారం కోసం ఒప్పందాలు చేసుకున్నారు. అమెరికా పర్యటన ముగించుకుని శనివారం కైరో చేరుకున్న ప్రధాని మోదీకి విమానాశ్రయంలో ఈజిప్ట ప్రధాని మోస్తఫా మడ్ బౌలీ స్వాగతం పలికారు. మొదటి సారి ఈజిప్ట వెళ్లిన ప్రధాని.. ఆదివారం సాయంత్రం తన పర్యటనను ముగించుకున్నారు. ఈ పర్యటనలో ప్రధాని మోదీ అధ్యక్షుడు అబ్దెల్ ఫతాహ్ ఎల్-సిసితో చర్చలు జరిపారు. అరబ్ దేశం అత్యున్నత గౌరవం 'ఆర్డర్ ఆఫ్ ది నైల్'ను ప్రధాని మోదీ అందుకున్నారు. వాణిజ్యం, పెట్టుబడులు, ఇంధన సంబంధాలు, ప్రజల మధ్య సంబంధాలను మెరుగుపరచడంపై దృష్టి సారించి ఇరు దేశాల మధ్య వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని బలోపేతం చేసే దిశగా చర్చలు జరిపారు. రెండు దేశాలు తమ సంబంధాన్ని "వ్యూహాత్మక భాగస్వామ్యం"గా పెంచుకున్నాయి. ప్రెసిడెంట్ ఎల్-సిసి మోడీకి ఈజిప్ట్ అత్యున్నత రాష్ట్ర గౌరవమైన 'ఆర్డర్ ఆఫ్ ది నైల్' అవార్డును ప్రదానం చేశారు. ప్రధాని మోదీకి లభించిన 13వ అత్యున్నత రాష్ట్ర గౌరవం ఇది.

# వైఎస్సార్ లా నేస్తం విడుదల

(మొదటిపేజీ తరువాయి)

ఇప్పటికే వెల్ఫేర్ ట్రస్టును ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ ట్రస్ట్ ద్వారా మెడిక్లెయిం కాని, ఇతరత్రా అవసరాలకు ఈ ఫండ్ నుంచి రూ.25 కోట్లు సహాయం చేయడం జరిగిందన్నారు. న్యాయవాదులకు రాష్ట్ర ప్రభుత్వం తోడుగా నిలిచిందని, ప్రభుత్వం తరఫునుంచి న్యాయవాదులను కోరేది ఒక్కటే..జూనియర్లుగా ఉన్న న్యాయవాదులు ప్రతి ఒక్కరూ కూడా దీనివల్ల మంచి జరిగితే.. వీరు స్థిరపడ్డాక ఇదే మమకారం పేదలపట్ల విశ్వాసం చూపిస్తారని.. ఒక అన్నగా, ఒక స్నేహితుడిగా వారి దగ్గరనుంచి ఆశిస్తున్నానని చెప్పారు. దీన్ని ఎప్పుడూ మరిచిపోవద్దని సీఎం జగన్ కోరారు. రాష్ట్రవ్యాప్తంగా అర్హులైన 2,677 మంది యువ న్యాయవాదుల ఖాతాల్లో నెలకు రూ.5 వేల స్టైఫండ్ చొప్పున 2023?24 సంవత్సరానికి మొదటివిడత 'వైయస్ఆర్ లా నేస్తం' ఆర్థిక ప్రోత్సాహకాన్ని సీఎం జగన్ తాడేపల్లిలోని ముఖ్యమంత్రి క్యాంపు కార్యాలయంలో బటన్ నొక్కి విడుదల చేశారు.

# కేసీఆర్ తో పెట్టుకున్న ఏ నాయకుడు బాగుపడలేదు

(మొదటిపేజీ తరువాయి)

ఇస్తున్నందుకా? అని నిలదీశారు. జేపీ నడ్డా ఈ మాటలు మాట్లాడడానికి ఓ హద్దు అదుపూ అనేది ఉండాలని అన్నారుగత కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో కరెంట్ కష్టాలు ఉన్నాయని గుర్తు చేశారు. ప్రస్తుతం తెలంగాణలో 24 గంటల విద్యుత్ సరఫరా చేస్తున్నామని చెప్పారు. ఎండా కాలంలో నీటి సమస్య లేకుండా ఇబ్బందులను సీఎం కేసీఆర్ పరిష్కరించారని అన్నారు. నారపల్లి నుంచి ఉప్పల్ వరకు రహదారి నిర్మాణం పూర్తయితే ట్రాఫిక్ సమస్యలు తీరతాయని చెప్పారు. కేంద్ర ప్రభుత్వ నిర్లక్ష్యం వల్లే నాలుగేళ్ల నుంచి రహదారుల నిర్మాణం ఇంకా పూర్తి కాలేదని ఆరోపించారుఅవినీతి గురించి టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి మాట్లాడితే పులి శాకాహారం గురించి మాట్లాడినట్లేనని కేటీఆర్ ఎద్దేవా చేశారు. ఒక హంతకుడే తాను చేసిన హత్యకు సంతాపం తెలిపినట్లు ఉంటుందని వ్యాఖ్యానించారు. రూ.50 లక్షల నోట్ల కట్టలతో దొరికి జైలుకెళ్లొచ్చిన వ్యక్తి చెప్పే నీతి ముచ్చట్లను మనం వినాలా? అని నిలదీశారు. కాంగ్రెస్ నేతలు ఇప్పుడు మొసలి కన్నీరు కారుస్తున్నారని మండిపడ్డారు. ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటులో జాప్యంతో ఎంతో మంది ఉద్యమకారులు చనిపోయారని, దానికసోనియాగాంధీ కారణం కాదా? అని ప్రశ్నించారు. 9 ఏళ్లలో ఒక్కో పని చేసుకుంటూ హైదరాబాద్, తెలంగాణను అభివృద్ధి చేసుకుంటున్నామని.. పేదలను కడుపులో పెట్టుకుని చూసుకుంటున్నామని చెప్పారు. ఈ విషయాలను ప్రజలంతా గమనించాలని కేటీఆర్ కోరారు. ఉప్పల్ కూడలిలో రద్దీ ఎక్కువైనందున రోడ్లు దాటేందుకు ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అందుకే పాదచారులు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కోకుండా రోడ్డు దాటేందుకు ఉప్పల్ చౌరస్తాలో రూ.36.50 కోట్ల ఖర్చుతో స్కైవాక్ నిర్మించారు. ఈ స్కైవాక్ ను ఐటీ, మున్సిపల్ శాఖ మంత్రి కేటీఆర్ సోమవారం (జూన్ 26) ప్రారంభించారు. ప్రయాణికులు రామంతాపూర్ నుంచి ఉప్పల్ వైపు.. ఉప్పల్ వైపు నుంచి రామంతాపూర్ వైపు.. నాగోల్ వైపు నుంచి హబ్సీగూడ వైపు.. హబ్సీగూడ వైపు నుంచి నాగోల్ వైపు పాదచారులు స్కైవాక్ ద్వారా భద్రంగా రోడ్డు దాటొచ్చు.

# బండెనక బండి కట్టి...

(మొదటిపేజీ తరువాయి)

రోడ్డు మార్గంలో మహారాష్ట్రకు వెళ్లనుకున్న కేసీఆర్‌ను.. భారీ కాన్వాయ్ ఫాలో కాబోతోంది. కేసీఆర్‌తో పార్టీ ముఖ్యనేతలు మాత్రమే కాదు.. మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, రాష్ట్రస్థాయి చైర్మన్లు, ఇతర ప్రజా ప్రతినిధులు, పార్టీ జిల్లా స్థాయి నేతలు కూడా బయల్దేరి వెళు న్నారు. పూర్తిగా రోడ్డు మార్గంలోనే సాగనున్న ఈ పర్యటన కోసం అన్ని ఏర్పాట్లు చేశారు బీఆర్ఎస్ నేతలు. హైదరాబాద్ నుంచి 500 కిలోమీటర్ల దూరంలో ఉన్న సోలాపూర్‌కు ఇవాళ సాయంత్రం వరకు చేరుకునేలా చేరుకునేలా ప్లాన్ చేశారు.షోలాపూర్‌లో పలువురు నేతలు గులాబీ కండువా కప్పుకోన్నారు. స్థానిక నాయకుడు భగీరథ్ బాల్కే.. కేసీఆర్ సమక్షంలో బీఆర్ఎస్ తీర్థం పుచ్చుకోనున్నారు. షోలాపూర్ చేనేత కార్మికులతోనూ కేసీఆర్ కలవనున్నారు. రాత్రికి షోలాపూర్‌లోనే బస చేయనున్న ముఖ్యమంత్రి.. ఉదయం పండరీపూర్ చేరుకుంటారు. విఠలేశ్వరాలయంలో ప్రత్యేక పూజలు చేయనున్నారు. అనంతరం సీఎం కేసీఆర్ దారాశివ్ జిల్లాలోని శక్తి పీఠం తుల్జాభవాని అమ్మవారిని దర్శించుకుంటారు. అక్కడి నుంచి రోడ్డు మార్గంలో తిరిగి హైదరాబాద్ చేరుకుంటారు.ఇప్పటికే మహారాష్ట్రలో దూకుడుగా ముందుకెళ్తున్న బీఆర్ఎస్ నాగ్‌పూర్‌లో ఇటీవలే పార్టీ ఆఫీస్‌ను కూడా ప్రారంభించుకుంది. తాజాగా కేసీఆర్ రెండ్రోజుల పర్యటనలో ఆధ్యాత్మిక కోణమే కనిపిస్తున్నా.. విరామ సమయాల్లో జరిగే రాజకీయ మీటింగులు, చర్చలు మహారాష్ట్ర బీఆర్ఎస్‌కు మరింత బలాన్నిస్తుందని గులాబీ శ్రేణులు భావిస్తున్నాయి. అంతేకాకుండా పలువురు మహారాష్ట్ర నేతలు కూడా సీఎం కేసీఆర్ సమక్షంలో బీఆర్ఎస్ లో చేరనున్నారు.మహారాష్ట్ర పర్యటన కోసం సీఎం కేసీఆర్ స్వయంగా 400 మంది ముఖ్యనేతలకు ఫోన్ చేసి పలిపించినట్లు తెలుస్తుంది. దాదాపు 4గంటలపాటు భారీ కాన్వాయ్‌లో పయనించి.. మధ్యాహ్నం ఒంటిగంటకు మహారాష్ట్రలోని ధారాశివ్ జిల్లా ఒమర్గాకు చేరుకుంటారు. ఒమర్గాలో మధ్యాహ్నం భోజనం చేస్తారు. సాయంత్రం 4.30కి సోలాపూర్ చేరుకొని.. రాత్రికి అక్కడే బస చేస్తారు. మంగళవారం మళ్లీ తిరుగు పయనం కానున్నారు.

# 30 వేల కియా కరెన్స్ కార్ల రీకాల్

(మొదటిపేజీ తరువాయి)

యూనిట్లను రీకాల్ చేసినట్లు కంపెనీ ఓ ప్రకటనలో తెలిపింది.

రీకాల్‌లో భాగంగా క్లస్టర్ బూటింగ్ ప్రక్రియలో ఏదైనా సమస్య ఉంటే ఉచితంగానే సాఫ్ట్‌వేర్ అప్‌డేట్ చేసి ఇస్తామని కియా తెలిపింది. లేదంటే క్లస్టర్ పూర్తిగా ఆగిపోయే అవకాశం ఉందని తెలిపింది. రీకాల్ ప్రక్రియలో భాగంగా వినియోగదారులకు ఎలాంటి ఇబ్బందీ కలగకుండా చూస్తామని, వినియోగదారులకూ వ్యక్తిగతంగానూ సమాచారం అందిస్తామని తెలిపింది. షెడ్యూల్ అపాయింట్‌మెంట్స్ కోసం అథరైజ్డ్ డీలర్లను వినియోగదారులు సంప్రదించాల్సి ఉంటుందని పేర్కొంది.

# ప్రజా సమస్యల పరిష్కారం కొరకే జగనన్న సురక్ష పథకం



**తుగ్గలి**

రాష్ట్రంలో ప్రజల సమస్యలను పరిష్కరించి, ప్రజలకు లబ్ధి చేకూర్చుట కొరకే జగనన్న సురక్ష పథకాన్ని ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టారని తుగ్గలి మండల సచివాలయాల కన్వీనర్ హనుమంతు తెలియజేశారు.సోమవారం రోజున శభాష్ పురం గ్రామ సచివాలయం నందు హనుమంతు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 11 రకాల పథకాల గురించి ప్రతి ఒక్క వాలంటరీ ప్రతి ఇంటికి వెళ్ళి వారికి సంక్షేమ పథకాలు పొందారో లేదో తెలుసుకొని, వారి సమస్య ఏమైనా ఉంటే 13/07/2023 వ తారీకు నుంచి 19/07/2023 వరకు మీ వార్డు నందు సమస్యలు అన్ని ఇవ్వాలని మీ మొబైల్ నందు సర్వే కంప్లీట్ చేయాలని వాలంటీర్లకు ఆయన తెలియజేశారు. వాలంటీర్లకు వచ్చిన సమస్యలకు టోకెన్లు తయారు చేయాలని ఆయన తెలియజేశారు.ప్రజల సమస్య పరిష్కారం కొరకు 20వ తేదీన అధికారులు నేరుగా వచ్చి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తారని ఆయన తెలియజేశారు.గ్రామ పంచాయతీ నందు ఎలాంటి సమస్యలు లేకుండా చేయడానికే జగనన్న సురక్ష పథకాన్ని ప్రవేశపెట్టామని ఆయన తెలియజేశారు.ప్రజల సమస్యల పరిష్కారం కొరకు మన నియోజకవర్గ శాసన సభ్యురాలు శ్రీదేవి ప్రత్యేక శ్రద్ధ చూపి స్పందిస్తున్నారని,కావున 20వ తేదీ లోపు అధికారులు ప్రజల సమస్యలు పరిష్కారం కొరకు కృషి చేయాలని మండల సచివాలయాల కన్వీనర్ హనుమంతు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రెటరీ కార్తీక్, సచివాలయం అధికారులు,గ్రామ వాలంటీర్లు, వైయస్సార్సీపి నాయకులు, సచివాలయ కన్వీనర్లు,గృహసారతులు తదితరులు పాల్గొన్నారు.

# కేదార్‌నాథ్ యాత్రకు తాత్కాలిక బ్రేక్

(మొదటిపేజీ తరువాయి)

వారు ఉండేందుకు తాత్కలిక ఏర్పాట్లు కూడా చేసినట్లు రుద్రప్రయాగ కలెక్టర్ మయూర్ దీక్షిత్ వెల్లడించారు. అంతేకాదు కేవలం కేదార్‌నాథ్, రుద్రప్రయాగ ప్రాంతాల్లోనే కాకుండా రాష్ట్రవ్యాప్తంగా పలు ప్రాంతాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని.. వీటి ప్రభావంతో వరదలు కూడా వచ్చే ప్రమాదం ఉందని అధికారులు హెచ్చరికలు జారీ చేశారు. దీంతో సహాయక బృందాలు, పోలీసులు అధికారులు వర్షాలు పడే ప్రాంతాల్లో అప్రమత్తంగా ఉండాలని ముఖ్యమంత్రి పుష్కర్ సింగ్ దామి ఆదేశించారు



# అంబేద్కర్ స్మృతి వనం ఇంకెప్పుడు

### మూడేళ్ల నుంచి కొనసాగో...తున్న పనులు

**విజయవాడ :**

ఏపీలో అంబేద్కర్ విగ్రహ నిర్మాణం సాగుతూనే ఉంది. వారం పదిరోజులకోసారి మంత్రులు, అధికారులు సందర్శించడం, నేడో రేపో రెడీ అయిపోతుందని ప్రకటించడం పరిపాటిగా మారింది. రూ.400కోట్ల రుపాయల బడ్జెట్ పెరిగినా విగ్రహ నిర్మాణం మాత్రం అనుకున్న స్థాయిలో ముందుకు కదలడం లేదు. అంబేద్కర్ 125వ జయంతిని పురస్కరించుకుని మొదలుపెట్టిన 125 అడుగుల విగ్రహ నిర్మాణం కొనసాగుతోంది. విజయవాడ నడిబొడ్డన స్వరాజ్య మైదానంలో భారీ అంబేద్కర్ విగ్రహ నిర్మాణాన్ని చేపట్టారు. నిర్మాణ పనులు ఏడాది క్రితమే పూర్తి కావాల్సి ఉన్నా డిజైన్లు ఖరారు కాకపోవడం, నిధుల లేమి వంటి సమస్యలతో దాదాపు ఏడాది ఆలశ్యంగా పనులు ప్రారంభం అయ్యాయి. ఈ ఏడాది ఏప్రిల్ నాటి పనులు పూర్తి చేస్తామని ప్రకటించినా చేయలేకపోయారు.ఎస్సీ సబ్ ప్లాన్ నిధులతో ప్రారంభించిన అంబేద్కర్ విగ్రహ నిర్మాణం అంచనాలు రెట్టింపయ్యాయి. పొరుగున తెలంగాణ రాష్ట్రంలో అన్ని హంగులతో రూ.200కోట్ల రుపాయల వ్యయంతో విగ్రహ నిర్మాణం పూర్తైతే అదే తరహా విగ్రహానికి ఏపీలో రూ.400కోట్లకు అంచనాలు పెంచారు.సబ్ ప్లాన్ నిధులతో చేపట్టిన విగ్రహ నిర్మాణంలో దానికి సంబంధం లేని పనులు కూడా కలిపేసి అంచనాలు పెంచారనే ఆరోపణలు ఉన్నాయి. ప్రాథమికంగా రూ.380 కోట్ల రుపాయల వ్యయంతో నిర్మిస్తున్న అంబేద్కర్ స్మృతివనం ప్రాజెక్టు నత్తనడకన సాగుతున్నా అంబేద్కర్ జయంతి రోజుకు పనులు పూర్తి అవుతాయని మొదట్లో చెబుతూ వచ్చారు. ముఖ్యమంత్రి మొదలుకుని మంత్రులు, అధికారుల వరకు వారం, పదిరోజులకో సారి విగ్రహ నిర్మాణం పరిశీలించడం సిద్దమైపోతుందని ప్రకటనలు గుప్పించారు. చివరకు గడువులోగా పూర్తి కాదని తెలిసి జులై నాటికి సిద్ధం చేస్తామని ప్రకటించారుఆ గడువులోగా కూడా విగ్రమ నిర్మాణం పూర్తి కాదని తెలిసినా గత ఆర్నెల్లుగా మంత్రులు, అధికారులు అబద్దాలతో జనాల్ని మభ్య పెడుతూ వచ్చారు. అంబేద్కర్ జయంతి నాటికి విగ్రహ నిర్మాణం పూర్తి కాదని తేలిపోవడంతో జులై నాటికి నిర్మాణం పూర్తి చేస్తామని ప్రకటించారు. ప్రస్తుత పరిస్థితుల్లో జులై నాటికి కూడా విగ్రహ నిర్మాణం సాధ్యం కాదని తేలిపోయింది. సగానికి పైగా విగ్రహ నిర్మాణం పూర్తి చేయాల్సి ఉంది.అంబేద్కర్ స్మృతివనం నిర్మాణ వ్యయం రూ.268 కోట్ల నుంచి రూ.380 కోట్లకు చేరినట్లు మంత్రి, అంబేద్కర్ నిర్మాణ కమిటీ ఛైర్మెన్ మేరుగు నాగార్జున వెల్లడించారు. నిర్మాణ వ్యయం పెరిగినా నాణ్యతలో ఎక్కడా రాజీపడకుండా జరుగుతున్న స్మృతివనం, 125 అడుగుల అంబేద్కర్ విగ్రహ నిర్మాణ పనులను జూలై నాటికి పూర్తి చేస్తామని కొద్ది నెలల క్రితం ప్రకటించారు. 2020లో అంబేద్కర్ స్మృతి వనం నిర్మాణానికి వైసీపీ ప్రభుత్వం శంకుస్థాపన చేసింది.ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి విజయవాడ లో వేల కోట్ల రుపాయల విలువైన పీడబ్ల్యుడీ గ్రౌండ్స్ భూములను అంబేద్కర్ స్మృతివనం నిర్మాణానికి కేటాయించడంతో పాటుగా రూ.268 కోట్ల ను మంజూరు చేశారు. స్మృతివనం ప్రాంగణాన్ని అత్యాధునిక పద్ధతుల్లో సుందరీకరించాలని నిర్ణయించడంతో అదనంగా మరో రూ.106 కోట్లను మంజూరు చేశామన్నారు. పురపాలక శాఖ మరో రూ.6 కోట్లను స్మృతివనం పనులకు మంజూరు చేసిందని, ప్రస్తుతం అంబేద్కర్ స్మృతివనం నిర్మాణ వ్యయం రూ.380 కోట్లకు చేరిందని వివరించారు.విగ్రహావిష్కరణ పూర్తయ్యే సమయానికి అంచనా వ్యయం రూ.400 కోట్లు దాటే అవకాశం ఉందని అభిప్రాయపడ్డారు. అయితే నిర్మాణ వ్యయం ఎంతగా పెరిగినా స్మృతివనం పనులు చరిత్రలో మిగిలిపోయేలా చేయాలని సీఎం జగన్మోహన్ రెడ్డి ఆదేశించడంతో దేశంలో మరెక్కడా లేని విధంగా ఈపనులను పూర్తి చేయడానికి చర్యలు తీసుకుంటున్నామని చెప్పారుఅంబేద్కర్ విగ్రహ నిర్మాణంతో పాటు విజయవాడలో ఫుట్‌పాత్‌ల మీద గ్రానైట్‌లు పరిచే కార్యక్రమాన్ని కూడా అధికారులు చేపట్టారు. ఎక్కడా లేని విధంగా ఫుట్‌పాత్‌లను గ్రానైట్ రాళ్లతో అలంకరించడానికి అంబేద్కర్ స్మృతి వనం నిధుల్ని వినియోగిస్తున్నారు. విగ్రహ నిర్మాణంలో భారీ ఎత్తున అవకతవకలు జరుగుతున్నాయనే ఆరోపణలు కూడా ఉన్నాయి.పొరుగు రాష్ట్రంలో రూ.200కోట్లతో విగ్రహ నిర్మాణం, ఆడిటోరియం, లైబ్రరీ వంటి హంగులు పూర్తి చేస్తే ఏపీలో అవే పనులకు రూ.400కోట్లు ఎలా అవుతున్నాయనే లెక్కలు మాత్రం బయటపెట్టడం లేదు. అంచనాలు భారీగా పెరిగినా విగ్రహ నిర్మాణం మాత్రం ఎప్పటికి పూర్తవుతుందనేది మాత్రం స్పష్టంగా చెప్పలేకపోతున్నారు. ఎన్నికల నాటికి విగ్రహాన్ని రెడీ చేయాలని మాత్రం భావిస్తున్నట్లు గుసగుసలు వినిపిస్తున్నాయి.

# గుబ్బా చౌల్ట్రీలో కుటుంబ వివాదం

**తిరుమల :**

తిరుమల గుబ్బా చౌల్ట్రీలో కుటుంబ వివాదం నడుస్తోంది. ఆర్ ఆర్ నాథన్ ఆధ్వర్యంలో గుబ్బా చౌల్ట్రీ ఏర్పాటు చేయగా.. ప్రస్తుతం ఇది కరెప్షన్ కు అడ్డాగా మారిందని ఆర్ ఆర్ నాథన్ చిన్న కొడుకు అరుణ్ కుమార్ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఆర్య వైశ్యుల కోసం తిరుమలలో గుబ్బా, చిత్తూరులో చారిటీ సత్రాలు ఉన్నాయని తెలిపారు. గుబ్బా చౌల్ట్రీ ఫామిలీ ప్రాపర్టీ కాదు... దాతల సహకారంతో కట్టిందని ఆయన గుర్తు చేశారు. ఇప్పుడు తన అన్నలైన జీవన్ కుమార్, అశ్విన్ కుమార్ లు ఫామిలీ ప్రాపెర్టీగా వినియోగిస్తున్నారని వివరించారు. తన తండ్రి ఆర్ఆర్ నాథన్ బ్రతికి ఉన్న సమయంలో రూ. 300 లకే రూములు ఇచ్చే వాళ్ళమని చెప్పారు. కానీ ఇప్పుడు నాన్ ఏసీ రూములు రూ. 1500, ఏసీ రూములు రూ. 2000 వేలుగా మార్చేశారన్నారు. ఇది ధర్మసత్రం అని.. ఇందులో ధర్మ కార్యక్రమాలు మాత్రానే సాగాలని చెప్పారు. అక్రమాలకు తావు ఇవ్వకుండా ఉండాలని అన్నారు. ఆర్య వైశ్యుల నుంచి గుబ్బ సత్రాన్ని దూరం చేస్తున్నారని వాపోయారు.ఇతర కులాల వారికీ అధిక రేట్లకు రూములను విక్రయిస్తున్నారని అరుణ్ కుమార్ తెలిపారు. గతంలో 70 రూములు ఆర్య వైశ్యలకు, దాతలకు ఇచ్చేవాళ్లని... కానీ ఇప్పుడు 20 రూములు కూడా ఇవ్వడం లేదని స్పష్టం చేశారు. ఇతర కులాల వారు సత్రానికి వస్తే.. ఫేక్ డొనేషన్ స్లిప్ ఇస్తున్నారని వెల్లడించారు. దాతకు రూ. 500 కు రూము కేటాయించాలని 20 రూములు ఇస్తుంటే... మిగిలిన రూములు రూ 2 వేలకు విక్రయిస్తున్నారని వివరిస్తున్నారు. ప్రస్తుతం గుబ్బా చౌల్ట్రీలో కుటుంబ రాజ్యం సాగుతుందన్నారు. అలాగే జీవన్ కుమార్, అశ్విన్ కుమార్ లు ఇందుకోసం చెన్నైలో ప్రత్యేక కార్యాలయాన్ని ఏర్పాటు చేసుకున్నారని కూడా అరుణ్ కుమార్ వ్యాఖ్యానించారు. ఇది ఇలానే కొనసాగితే టీటీడీ సత్రాన్ని హ్యాండ్ ఓవర్ చేసుకొనే అవకాశం ఉందని చెప్పారు.

# పక్క చూపులు చూస్తున్న గల్లా ఫ్యామిలీ

**తిరుపతి :**

ఏపీలో తెలుగుదేశం పార్టీ పరిస్తితి కాస్త విచిత్రంగా ఉందనే చెప్పాలి?ఆ పార్టీ కాస్త పుంజుకున్నట్లే కనిపిస్తుంది?మళ్ళీ వెంటనే కిందకు పడుతున్నట్లు ఉంటుంది. అసలు టోటల్ గా పార్టీ పరిస్తితి కన్ఫ్యూజన్ గా ఉందని చెప్పాలి. సరే ఎలా ఉన్నా సరే అధినేత చంద్రబాబు మాత్రం పార్టీ కోసం ఇంకా కష్టపడుతూనే ఉన్నారు. ఈ వయసులో కూడా పార్టీని నిలబెట్టడానికి ప్రయత్నిస్తున్నారు.అయితే చంద్రబాబు మాత్రం కష్టపడుతున్నారు గాని, కింద ఉన్న నేతలు మాత్రం ఆ స్థాయిలో పనిచేస్తున్నట్లు కనిపించడం లేదు. ఏదో కొందరు మాత్రమే ఎఫెక్టివ్ గా పనిచేస్తుంటే?మరికొందరు మొక్కుబడిగా పనిచేస్తున్నారు. ఇంకా కొందరు నేతలైతే పార్టీలో కనిపించడం లేదు. ఇలా పార్టీలో రకరకాల పరిస్తితులు ఉన్నాయి. ఇదే క్రమంలో కొందరు నేతలు పార్టీకి ప్లస్ అవుతుంటే, మరికొందరు మైనస్ అవుతున్నారు. అలాగే వైసీపీ నుంచి కొందరు టీడీపీలోకి వచ్చేందుకు ప్రయత్నిస్తుంటే?.మరికొందరు పరిస్తితులని బట్టి టీడీపీని వదిలేయడానికి చూస్తున్నారు.టీడీపీ అధికారం కోల్పోయాక చాలామంది నేతలు వైసీపీ వైపుకు వెళ్ళిపోయారు. అయితే ఓ ఏడాది నుంచి పెద్దగా వలసలు నడవటం లేదు..వైసీపీలోకి ఏ టీడీపీ నాయకుడు వెళ్ళడం లేదు. ఇంకా రివర్స్ లో వైసీపీ నేతలే టీడీపీలోకి వచ్చే పరిస్తితి కనిపిస్తోంది. ఇక ఇలాంటి తరుణంలో టీడీపీకి పెద్ద షాక్ ఇచ్చేలా సీనియర్ నాయకురాలు గల్లా అరుణకుమారి స్టేట్మెంట్ ఉంది.గతంలో కాంగ్రెస్ పార్టీలో కీలకంగా పనిచేసిన అరుణ?తర్వాత తన కుమారుడు జయదేవ్ తో కలిసి టీడీపీలోకి వచ్చేశారు. ఇక జయదేవ్ వరుసపెట్టి రెండు సార్లు గుంటూరు ఎంపీగా గెలిచారు. అటు అరుణ 2014లో పోటీ చేసి ఓడిపోయి, తర్వాత పోటీకి దూరమయ్యారు. ఇక రాజకీయంగా టీడీపీలో ఉన్నారు. కానీ తాజాగా తను రాజకీయాలకు దూరమవుతున్నట్లు ప్రకటించారు. సరే దూరమైతే దూరమయ్యారు?కానీ ఆమె ఇక్కడ ఊహించని ట్విస్ట్ ఇచ్చింది..తన కుటుంబంలో ఉన్నవారు అనుచరులు ఏ పార్టీలో భవిష్యత్ ఉంటుందో, ఆ పార్టీలోకి వెళ్లొచ్చని అన్నారు. అంటే పరోక్షంగా టీడీపీని వదిలి వెళ్లొచ్చని చెప్పారని అర్థం చేసుకోవచ్చు. ఇక అరుణ మాటలు చూస్తుంటే త్వరలోనే జయదేవ్ సైతం టీడీపీకి గుడ్ బై చెప్పేస్తారని కథనాలు వస్తున్నాయి. చూడాలి మరి గల్లా ఫ్యామిలీ.. బాబుకు హ్యాండ్ ఇస్తుందో లేదో.

# డిసెంబర్ లో ఏపీ ఎన్నికలు

**విజయవాడ :**

ఏపీ, తెలంగాణ రాష్ట్రాలతో పాటు దేశంలోని వివిధ రాష్ట్రాల్లో అసెంబ్లీ ఎన్నికలకు సమయం దగ్గరపడుతోంది. కొన్ని రాష్ట్రాల్లో వచ్చే ఏడాది ఎన్నికలు జరగనుండగా.. మరికొన్ని ప్రాంతాల్లో అంతకన్నా ముందే ఎన్నికలు జరిగే అవకాశాలు కనిపిస్తున్నాయి. తెలంగాణలో సాధారణంగా డిసెంబరులో అసెంబ్లీ ఎన్నికలు జరగాల్సి ఉంది. కానీ ఈసారి అంతకన్నా ముందే ఎన్నికలు నిర్వహించాలని ఈసీ భావిస్తున్నట్లు తెలిపింది. ఎన్నికల విషయమై ఇటీవలే ఎలక్షన్ కమిషన్ బృందం తెలంగాణలో మూడురోజులు పర్యటించి, ఉన్నత అధికారులతో వరుస భేటీలు నిర్వహించింది. రాష్ట్రంలో పర్యటించిన బృందంలో సీనియర్ డిప్యూటీ ఎలక్షన్ కమిషనర్ ధర్మేంద్ర శర్మ, ఆర్ కే గుప్తా, సంజయ్ కుమార్, అండర్ సెక్రటరీ అవినాశ్ కుమార్, ప్రిన్సిపల్ సెక్రటరీ హిర్దేశ్ కుమార్, ఇతర డిప్యూటీ కమిషనర్లు ఉన్నారు. ప్రభుత్వ ముఖ్యకార్యదర్శి, కలెక్టర్లు, ఐటీ, పోలీసు ఉన్నత అధికారులతో రెండురోజుల పాటు వరుస సమావేశాలు నిర్వహించింది. సమయం ప్రకారం ఎన్నికలకు సిద్ధంగా ఉండాలని ఈసీ సూచించినట్లు తెలుస్తోంది. అయితే డిసెంబర్ 7 లోపే రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికలు జరగవచ్చని ఈసీ పరోక్షంగా సంకేతాలిచ్చింది. అధికారులు కూడా అదే జరగవచ్చని చెబుతున్నారు. ఈసీ కొత్తగా తీసుకు వచ్చిన సాంకేతికత, కొత్త అప్లికేషన్ల వాడకంపై అవగాహనతో పాటు.. ఓటర్ జాబితా, నోటిఫికేషన్, ఎన్నికల కోడ్ అమలు, పోలీస్ చెకింగ్ పాయింట్ల ఏర్పాటు, ఈవీఎంల భద్రత తదితర అంశాలపై రాష్ట్ర ప్రభుత్వ ఉన్నత అధికారులతో ఈసీ బృందం చర్చించింది. ఎన్నికల నేపథ్యంలో మూడేళ్లుగా ఒకే ప్రాంతంలో విధులు నిర్వహిస్తున్న అధికారులను త్వరగా బదిలీ చేయాలని కూడా ఈసీ బృందం ఆదేశించినట్లు సమాచారం.

### చెరో దారిలో బీజేపీ, జనసేన

ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్‌లో జరుగుతున్న రాజకీయ పరిణామాలను చూస్తుంటే వచ్చే ఎన్నికల్లో టీడీపీ నేతలు, జనసేన నేతలకు పొత్తులపై క్లారిటీ లేదనే చర్చ సాగుతోంది. కలిసి పోటీ చేస్తామని చెబుతున్నా ఆ దిశగా ఎలాంటి చర్యలు కనిపించడం లేదు. పైగా టీడీపీ, జనసేన నేతలు వచ్చే ఎన్నికల్లో తమకే మెజారిటీ వస్తాయని చెప్పుకుంటున్నారు. దీంతో ఆయా పార్టీల కేడర్‌లో తీవ్ర గందరగోళం నెలకొంది. చంద్రబాబు నాయుడు, ఏపీ టీడీపీ అధ్యక్షుడు అచ్చెన్నాయుడు.. ఇప్పటికిప్పుడు ఎన్నికలు పెడితే తమ పార్టీకి 160 సీట్లకు తగ్గకుండా వస్తాయని అంటున్నారు. ఇలాంటి సమయంలో పొత్తు సాధ్యమేనా అనేది ఇప్పుడు ప్రశ్నగా మారింది. పొత్తు కుదిరితే చంద్రబాబు నాయుడు సీఎం పదవి చేపట్టాలి. సీఎం అయిన తర్వాతే అసెంబ్లీలో అడుగుపెడతానని ఆయన ఇప్పటికే ప్రతిజ్ఞ చేశారు. ఇటీవల జరిగిన మహానాడులో ఆయన ఇదే విషయాన్ని ప్రకటించారు. కాబట్టి చంద్రబాబు ముఖ్యమంత్రి అభ్యర్థి, అధికారంలోకి వస్తే తానే సీఎం అవుతాడని టీడీపీ వర్గాలు అంటున్నాయి. అయితే జనసేన నుంచి విరుద్ధమైన ప్రకటనలు వస్తున్నాయి. పవన్ కళ్యాణ్.. తాను ముఖ్యమంత్రి కావాలని ప్రజల ఆశీస్సులు కోరుతున్నారు. పొత్తు ఉంటే సీఎం పదవి పంచుకోవాలి. అయితే రెండు పార్టీల్లోని సందేహాలు వెలుగులోకి వచ్చినా అందుకు విరుద్ధంగా ప్రకటనలు వెలువడుతున్నాయి. మరోవైపు ఇప్పటికిప్పుడే పొత్తు ప్రకటిస్తే క్యాడర్‌లో గందరగోళం నెలకొంటుందని ఇరు పార్టీలు ఆందోళనకు గురవుతున్నట్లు రాజకీయ పరిశీలకులు చెబుతున్నారు. అందుకే నేతలు వ్యూహాత్మకంగా అడుగులు వేస్తున్నారు. ఇప్పట్లో పొత్తు లేకపోయినా.. ఎన్నికల ముందు చేతులు కలిపే అవకాశాలు కనిపిస్తున్నాయని పరిశీలకులు అంటున్నారు. అది సాధ్యం కాకపోతే, పార్టీలు ఒంటరిగా ఎన్నికలకు వెళ్లి, తమకు వచ్చిన సీట్ల ఆధారంగా అధికారాన్ని పంచుకోవచ్చు. ప్రజల మూడ్‌ని బట్టి రెండు పార్టీలు దీనిపై నిర్ణయం తీసుకుంటాయని అంటున్నారు పరిశీలకులు. అప్పటి వరకు ప్రశ్నలు, గందరగోళం మామూలే.

# కవి మల్లయ్యమహర్షిని సత్కరించిన మంత్రి

**కమాన్ పూర్**



రంగనాయక రచయితల సంఘం అధ్యక్షుడు పిన్నింటి మహేందర్ రెడ్డి సంపాదకీయం లో వెలువడ్డ "అమృత వర్షిణి" పుస్తక సంకలనం ఆర్థిక ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హారిష్ రావు ఆవిష్కరించి మాట్లాడు తు నేడు జనం సోషల్ మీడి యా మోజులో పడటం వల్ల పుస్తక పఠనం చదువడం రానురాను తగ్గి పోయిందని కాని పుస్తక పఠనం వల్ల మనిషి జ్ఞానంతో పాటు జ్ఞాపకశక్తి పెరుగుతుందని పేర్కొన్నారు. సిద్ధిపేటలోఆర్థిక,వైద్యఆరోగ్యశాఖ మంత్రి తన్నీరు హారిష్ రావు క్యాంపు కార్యాలయ సమావేశ మందిరంలో పుస్తక సంపాదకులు పిన్నింటి మహేందర్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో "అమృత వర్షిణి" పుస్తక సంకల నంలో పెద్దపల్లి జిల్లా కమాన్ పూర్ మండలం రొంపికుంట గ్రామ నివాసి రైతు, ప్రముఖ కవి, రచయిత, సామాజిక కార్యకర్త, డెమోక్రటిక్ జర్నలిష్ట్ ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శి, కూచన.మల్లయ్య మహర్షి రాసిన "కలల అలలు" కవిత అచ్చైంది.ముఖ్య అతిథి మంత్రి తన్నీరు హారిష్ రావు చేతుల మీదుగ పుస్తకం యిచ్చి శాలువతో సత్కరించి అభినందించా రు .ఈసందర్భంగా జరిగిన కార్యక్రమంలొ అరువై మంది కవులు, కవయిత్రులు సాహిత్య అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఉండేలా పటిష్ట చర్యలు

### అటవీ శాఖ ప్రధాన ముఖ్య సంరక్షణ అధికారి వై.మధుసూదన రెడ్డి వెల్లడి

**తిరుపతి**



తిరుమల నడక మార్గంలో భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఉండేలా పటిష్ట చర్యలు తీసుకుంటున్నామని ఆంధ్ర ప్రదేశ్ అటవీ శాఖ ప్రధాన ముఖ్య సంరక్షణ అధికారి వై. మధుసూదన రెడ్డి వెల్లడించారు. సోమవారం తిరుపతి లో మీడియా ప్రతినిధుల సమావేశంలో ఆయన మాట్లాడారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల చిరుత దాడి లో బాలుడు సురక్షితం గా బయటపడటం ఆ భగవంతుని కృప గా ఆయన అభిప్రాయపడ్డారు. చిరుతను ఇరవై నాలుగు గంటలు వ్యవధిలోనే బందించ గలిగామని అదే ప్రాంతంలో తల్లి చిరుత పులి ఉందనే విషయం అపోహ మాత్రమే అని, అయినా కెమెరా ట్రాప్ ద్వారా నిరంతరం పర్యవేక్షణ చేస్తున్నామని తెలిపారు. గతంలో పోలిస్తే అడవి దట్టంగా పెరిగిన కారణంగా నడకదారిలో వన్యప్రాణుల సంచారం ఉంటుందని అందువలన రాత్రి సమయాలలో భక్తులు గుంపులుగా వెళ్ళాలని ఆయన సూచించారు. అటవీ చట్టాల ప్రకారం ఫెన్సింగ్ వేయడం కుదరదని టీ టీ డీ వారితో సమన్వయం చేసుకుని సమస్య పరిష్కారం కోసం కృషి చేస్తామని తెలిపారు. భక్తులకు వన్య ప్రాణులకు ఎలాంటి ఘర్షణ వాతావరణం ఉండకూడదు అని ఆయన అభిప్రాయ పడ్డారు. టెక్నికల్ గా స్టడీ చేస్తున్నామని టీ టీ డీ అధికారులు పూర్తిగా సహకరిస్తున్నారని ఆయన తెలిపారు. తల్లి చిరుత కోసం ఆపరేషన్ కంటిన్యూ అవుతుందని, నడక మార్గంలో భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా ఉండేందుకు నిరంతరము చర్యలు తీసుకుంటూనే ఉంటామన్నారు. అదే విధంగా ఏనుగుల సంచారం విషయంలో కూడా ఎలాంటి ఆస్తి, ప్రాణ నష్టం జరుగకుండా పొరుగు రాష్ట్రాల తో కలిసి సమన్వయం చేసుకుని తగిన చర్యలు తీసుకుంటామ నితెలిపారు

### ఎర్రచదనం అమ్మకాలు చేపడతాం

ఎర్రచందనం గత ఫిబ్రవరిలో 372 టన్నులను అమ్మగా 272 కోట్ల రూపాయల ఆదాయం వచ్చిందని రెండవ సేల్ కు కేంద్ర ప్రభుత్వం అనుమతి కూడా వచ్చిందని తెలిపారు. టాస్క్ ఫోర్స్, అటవీ సిబ్బంది సమన్వయం తో కలిసి పనిచేస్తున్నారని ఆయన తెలిపారు. మీడియా ప్రతినిధుల సమావేశంలో తిరుపతి సర్కిల్ చీఫ్ కంజర్వేటర్ నాగేశ్వరరావు, తిరుపతి డీ ఎఫ్ వో సతీష్ రెడ్డి తదిరులు పాల్గొన్నారు.

# 'వసాద్"టైటిల్ తో చిత్రీకరిస్తున్న లఘుచిత్ర యూనిట్ సందడి

**చాగలమర్రి :**



గ్రామంలో టీ షాప్ నడుపుకుంటూ జీవనం సాగిస్తున్న ఓ సామాన్య యువకుడు నాసిర్ పఠాన్ .ఈయన వయసు చిన్నదైన పెద్ద పెద్ద ఆలోచనలే ఆయన్ని కొన్ని లఘు చిత్రాలకు రచయితగా మార్చాయి. అదే విధంగా నాసిర్ పఠాన్ ఇప్పటి వరకు 5 చిత్రాలకు పైగా దర్శకత్వం వహించారు.అదే విధంగ నాసిర్ పఠాన్ తీస్తున్న సరి కొత్త లఘుచిత్రం" వసాద్ " అనే టైటిల్ తో ముందుకు వస్తున్నాడు.ఇటీవల రోజుల్లో వసాద్ అనే షార్ట్ ఫిల్మ్ ట్రైలర్ రిలీజ్ చేయడం జరిగింది.ట్రైలర్ కి ప్రేక్షకుల నుంచి మంచి స్పందనే లభించింది .త్వరలో ఈ చిత్రాన్ని యూట్యూబ్ లో విడుదల చేయాలని డైరెక్టర్ నాసిర్ పఠాన్ చెప్పారు .ఈ షార్ట్ ఫిల్మ్ లో నటిస్తున్న నటి నటులు హీరో మాబాషా , విలన్ ఖలందర్ , యాక్టర్లు దోడియం చిన్న వాసు, వల్లంకొండు సాయి, హుసేన్ , అల్లంసా గారి దస్తగిరి, సాగర్ , బాలాజీ,చక్రధర్ ,అబ్దుల్ ,శ్రీకాంత్ , షాహిద్, గౌస్ సుభాష్ తదితరులు చాలా అద్భుతంగా నటించారు. ఈ షార్ట్ ఫిల్మ్ ని ఎడిటర్ వర్ధన్ చాలా చక్కగా తీర్చిదిద్దారు .ఐఓఆ వలి ఆరిఫ్ , లోకేష్ , సైఫ్ అల్తాఫ్ దాదాపు 5 మంది కలసి పని చెయ్యడము విశేషం. ఈ చిత్రీకరణ పూర్తి అయింది త్వరలో యూట్యూబ్ లో రిలీజ్ కాబోతుంది.ముఖ్యంగా ఫ్రెండ్స్ ప్రొడక్షన్ కు పేరు పేరునా ధన్యవాదాలు తెలిపిన షార్ట్ ఫిల్మ్ టీం సభ్యులు.

## ట్రాక్టర్ ను ఢీకొన్న ఈషైర్ వాహనం

**తిరుపతి**

తిరుపతి జిల్లా చంద్రగిరి మండలం పూతలపట్టు - నాయుడుపేట జాతీయ రహదారి పై జరిగిన రోడ్డు ప్రమాదం లో ఈషైర్ వాహనం ముందు వెళుతున్న ట్రాక్టర్ ను ఢీకొంది. ఈ ప్రమాదంలో ట్రాక్టర్ డ్రైవర్ కు, మరోకరికి స్వల్ప గాయాలు అయ్యాయి. గాయపడ్డ వారిని చికిత్స నిమిత్తం రుయా ఆసుపత్రికి తరలించారు. సంఘటన స్థలానికి చేరుకున్న చంద్రగిరి పోలీసులు, ట్రాఫిక్ ను క్రమబద్ధీకరించారు.

## పవన్ కళ్యాణ్ కు ఘన స్వాగతం

**ఏలూరు**

జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ వారాహి విజయ యాత్ర కోనసీమ జిల్లాలు విజయవంతంగా ముగించుకుని పశ్చిమగోదావరి జిల్లా నరసాపురంలో ప్రవేశించడంతో పవన్ కళ్యాణ్ కు స్వాగతం పలికేందుకు జనసైనికులు జనసేన వీర మహిళలు భారీగా నరసాపురం చేరుకుని పవన్ కళ్యాణ్ కు ఘన స్వాగతం పలికారు. మంగళవారం ఉదయం పార్టీ క్యాడర్ తో సమావేశమై పార్టీ బలబలాలపై చర్చించే అవకాశం ఉంది పవన్ కళ్యాణ్ రాకతో నరసాపురంలో సందడి వాతావరణం నెలకొంది.

## ఎలక్ట్రికల్ షాపు లో అగ్ని ప్రమాదం

**నిడదవోలు**

తూర్పుగోదావరి జిల్లా నిడదవోలులో గోదావరి ఎలక్ట్రికల్ షాపులో ఘోర అగ్నిప్రమాదం జరిగింది. సోమవారం రాత్రి సుమారు ఒంటిగంటకు మంటలు ఎగిసిపడ్డాయి. ఫైర్ సిబ్బంది మంటలను అదుపు చేసారు. విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణం కావచ్చని అనుమానిస్తున్నారు. సుమారు 40 లక్షల రూపాయల ఆస్తి నష్టం జరిగింది.

## బస్సు యాత్ర ఏర్పాట్లు పరిశీలించిన డా॥చదలవాడ

**నరసరావుపేట**

టీడీపీ ఆధ్వర్యంలో నిర్వహించనున్న ప్రజా చైతన్య బస్సు యాత్ర ఏర్పాట్లను నరసరావుపేట నియోజకర్గ టీడీపీ ఇన్-చార్జ్ డా??చదలవాడ అరవింద బాబు పరిశీలించారు. నరస రావుపేట మండలం కాకాని నుండి కోటప్పకొండ, ఎల్లమంద, నరసరావుపేట పట్టణం ములకలూరు వరకు ఈ యాత్ర సాగనుంది. ఇందుకు సంబందించిన వసతి,భోజన ఏర్పాట్లను స్థానిక నేతలతో కలిసి డా॥చదలవాడ పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ...టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు మహానాడులో ప్రకటించిన మ్యానిపెస్టో పై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు,వైసీపీ వైఫల్యాలు ప్రజల్లో ఎండగట్టేందుకు ఈ యాత్ర చేపట్టమన్నారు.వైసీపీ పాలనలో అన్ని వర్గాలు తీవ్రంగా నష్టపోయాయని వచ్చే ఎన్నికల్లో టీడీపీ గెలిపించేందుకు ప్రజలంతా సిద్దంగా ఉన్నారని డా??చదలవాడ అరవింద బాబు తెలిపారు.

## నేడు భారీ కాన్వాయ్ గా మహారాష్ట్రకు సీఎం కేసీఆర్



**హైదరాబాద్**

సీఎం కేసీఆర్ నేటి నుంచి రెండు రోజుల పాటు మహారాష్ట్రలో పర్యటించడానికి బయలుదేరారు. పండరీపూర్, తుల్జాపూర్ ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించనున్నారు. ఉదయం 10 గంటలకు హైదరాబాద్ నుంచి రోడ్డు మార్గాన కేసీఆర్ బయల్దేరారు. ఆయన వెంట పలువురు మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఇతర ప్రజా ప్రతినిధులు, బీఆర్ఎస్ నేతలు భారీ కాన్వాయ్ గా తరలి వెల్లారు. భారత్ రాష్ట్ర సమితి మహారాష్ట్రలో పార్టీ బలోపేతంపై దృష్టి సారించింది. బీఆర్ఎస్సు ఎప్పుడైతే స్థాపించారో ఆరోజు నుంచి మహారాష్ట్ర రాజకీయాల్లోకి ప్రవేశించింది. అక్కడి నుంచే దేశం మొత్తానికి విస్తరించడానికి సన్నాహాలు కూడా మొదలుపెట్టింది. ఈ క్రమంలోనే ఇటీవల జూన్ 15న మహారాష్ట్రలోని నాగపూర్లో పార్టీ తొలి కార్యాలయాన్ని ప్రారంభించిన విషయం తెలిసిందే. తాజాగా శనివారం ఛత్రపతి శంభాజీనగర్ జిల్లా గంగాపూర్లోని సావ్ఖేడా గ్రామ పంచాయతీ సర్పంచ్గా బీఆర్ఎస్ అభ్యర్థి ఏకగ్రీవంగా ఎన్నిక కావడంతో మహారాష్ట్రలో బీఆర్ఎస్ తన ప్రస్థానాన్ని మొదలుపెట్టిందిగా చెప్పుకోవచ్చు. ఈ క్రమంలో బీఆర్ఎస్ అధినేత, ముఖ్యమంత్రి కేసీఆర్ సోమవారం నుంచి రెండు రోజుల పాటు మహారాష్ట్రలో పర్యటించనున్నారు. పండరీపూర్, తుల్జాపూర్ ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించనున్నారు.

## చిట్టీ వ్యాపారి పరారీ



**కడప**

కడప జిల్లాలో మరో చిట్టీల వ్యాపారి మాయమయిపోయాడు. దాంతో బాధితులు లబోదిబోమంటున్నారు. కలసపాడు మండలంలో ప్రజల నుంచి పెద్ద మొత్తంలో డబ్బులు తీసుకొని రిటైర్డ్ హెడ్మాస్టర్ ప్రభాకర్ పరారయ్యాడు. చిట్టీలు, అప్పుల రూపంలో ప్రజల నుంచి రూ.4 కోట్లు మేర డబ్బు రిటైర్డ్ హెడ్మాస్టర్ తీసుకున్నట్లు సమాచారం. సారు పరారీతో బాధితులు జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ నిర్వహించే స్పందన కార్యక్రమంలో ప్రభాకర్ రావు పై ఫిర్యాదు చేసారు.

# ఐ ప్యాక్ వ్యవహారంపై గుర్రుగా నేతలు

**గుంటూరు :**

ఇండియన్ పొలిటికల్ యాక్షన్ కమిటీ .. ఐప్యాక్ . ప్రశాంత్ కిషోర్ కు చెందిన ఈ సంస్థ ఏపీలో వైఎస్ఆర్సీపీని మరోసారి గెలిపించే బాధ్యతలు తీసుకుంది. అందుకే రాష్ట్ర , నియోజకవర్గాల స్థాయిలో వివిధ దశల్లో టీములని ఏర్పాటు చేశారు. అయితే ఇదంతా పార్టీ కి సంబంధించిన వ్యవహారం. కానీ ఈ టీములు ఇప్పుడు అధికారిక సమావేశాల్లో కూర్చోవడం కొత్త వివాదాలకు దారి తీస్తోంది. అధికారులు కూర్చునేచోట వారి మధ్యలో కూర్చుని తమ పని చేసుకుంటున్నారు. ఇలా రావడం వివాదాస్పదమవుతుందని తెలిసినా వెనక్కి తగ్గడం లేదు. అసలు అధికారిక సమావేశాల్లో ఐ ప్యాక్ టీం సభ్యులు ఏం చేస్తారు ? ..గుంటూరు నగర పాలక సంస్థ సమావేశంలో ఐ ప్యాక్ సభ్యలను గుర్తించి టీడీపీ సభ్యులు రచ్చ చేశారు. దీంతో వారిని బయటకు పంపేయాల్సి వచ్చింది. మామూలుగా విజిటర్స్ కూర్చునే దగ్గర వీరు కూర్చుంటే అడిగేవారుండరు. కానీ వారు నేరుగా అధికారులు కూర్చునే సీట్లలో కూర్చున్నారు. ఎవరూ అభ్యంతరం చెప్పలేదు. టీడీపీ నేతలు గుర్తించడంతోనే విషయం బయటకు వచ్చింది. అది వైసీపీ సమావేశం కాదు. మరి వారికి అక్కడేం పని అన్నది చాలా మందికి వచ్చే డౌట్. వైసీపీలో అన్ని స్థాయిలోనూ ఐ ప్యాక్ పర్యవేక్షణ సొంత పార్టీ నేతలపై ఉంటుందని చెబుతున్నారు. ద్వితీయ శ్రేణి నేతల పని తీరును గుర్తించడానికి ఇలా రెండో వ్యవస్థను వైసీపీ ఏర్పాటు చేసుకుందని చెబుతున్నారు. గుంటూరులో కార్పొరేటర్ల పని తీరుపై .. వారు ఇలా కార్పొరేషన్ మీటింగ్ లోనే కూర్చుని ? నివేదికలు రాసుకుంటున్నారని అంటున్నారు. అయితే అది తప్పేమీ కాదు..వారి పార్టీ ఇష్టం. కానీ ఇక్కడ నేరుగా అధికారికంగా వచ్చి కూర్చోవడమే అధికార దుర్వినియోగం జరిగిందన్న విమర్శలు రావడానికి కారణం. ప్రస్తుతం ప్రశాంత్ కిషోర్ నేరుగా జోక్యం చేసుకోకకపోయినప్పటికీ ఆయన అనుంగు శిష్యుడు అయిన రిషిరాజ్.. ప్రస్తుతం వైఎస్ఆర్సీపీ స్ట్రాటజీలను డిసైడ్ చేస్తున్నారు.ఐ ప్యాక్ సర్వేలు ఎప్పుడు ప్రారంభించిందో కానీ.. అరవై , డెబ్బై మంది ఎమ్మెల్యేలకు మార్చాలని రిపోర్ట్ ఇచ్చారంటూ ఓ ప్రచారం ప్రారంభమయింది. అందులో ఫలానా వాళ్లు ఉన్నారంటూ పేర్లు కూడా వచ్చాయి. ఇవి అఫీషియల్ కాదు. కానీ అది నిజమేనని నమ్మేంతగా ప్రజల్లోకి వెళ్లిపోయింది. ఇది పార్టీకి డ్యామేజ్ చేసిందని చాలా మంది ఎమ్మెల్యేలు ఫిర్యాదు చేశారు. ఎన్నికలకు ఇంకా ఏడాదిన్నర సమయం ఉండగానే ఇలాప్రచారం చేయడం వల్ల ప్రభుత్వ వ్యతిరేకత ఎక్కువగా ఉందన్న అభిప్రాయం కలిగేలా చేశారంటున్నారు. ఇటీవల ఆ సంఖ్యను పద్దెనిమిదికి పరమితం చేశారు. ఐ ప్యాక్ టీంపై ... వైఎస్ఆర్సీపీ హైకమాండ్కు ఎవరెస్ట్ అంత నమ్మకం ఉంది. వారి నమ్మకం ముందు పార్టీ నేతల అసంతృప్తి చిన్నదే. అందుకే ఐ ప్యాక్ హవా వైఎస్ఆర్సీపీలో కొనసాగే అవకాశం ఎక్కువ ఉంది.అయితే ఐ ప్యాక్ సిబ్బందిని అధికారిక విధుల్లో భాగం చేయాలనుకోవడమే వివాదాస్పదం అవుతోంది.

# మల్లన్న సాగర్ నిర్వాసితులకు అన్యాయం

**మెదక్ :**

ఏడాది క్రితమే ఆ భూములు రీజినల్ రింగ్ రోడ్డు కింద పోతాయని అందరికీ తెలుసు. పలుమార్లు అధికారులు వచ్చి చూసి వెళ్లారు. డీజీపీఎస్ కో-ఆర్డినేట్స్ ఫిక్స్ చేశారు. ఈ మేరకు నోటిఫికేషన్ జారీ చేశారు. ఆ స్థలాన్నే భూములు కోల్పోయిన బాధితులకు కట్టబెట్టేందుకు కొందరు రంగం సిద్ధం చేశారు. సీఎం కేసీఆర్ ఇలాఖాలోనే అధికారులు, కాంట్రాక్టర్లు కలిసి నిధులు కాజేసేందుకు పన్నిన కుట్ర ఇది. అసలే మల్లన్నసాగర్లో సర్వం కోల్పోయిన బాధితులు. వారికి ఇచ్చిన నష్టపరిహారం అంతంత మాత్రమే. వారికి నివేశనా స్థలాల కింద ఇచ్చేందుకు వివాదాస్పద భూమిని ఎంపిక చేశారు. చకచకా ప్లాట్లు చేసి అప్పగించి చేతులు దులిపేసుకునేందుకు వ్యూహరచన చేస్తున్నారు. ఎలాగూ ఆర్ఆర్ఆర్ కింద భూ సేకరణ జరుపుతారు. అది ముందుగానే అధికారులకు, కాంట్రాక్టర్లకు తెలుసు. ఐనా పనులు చేసి రూ.కోట్లు కూడబెట్టేందుకు ప్లాన్ చేశారు.అది కూడా సీఎం కేసీఆర్ ప్రాతినిధ్యం వహిస్తున్న గజ్వేల్ నియోజకవర్గంలోనే జరుగుతున్నది. సిద్ధిపేట జిల్లా గజ్వేల్ మండలం ముట్రాజ్ పల్లి మీదుగానే రీజినల్ రింగ్ రోడ్డు వెళ్తుంది. ఈ మేరకు భూ సేకరణకు రంగం సిద్ధమైంది. ఏయే సర్వే నంబర్లలోని భూములు పోతాయో వీఆర్వో మొదలు కలెక్టర్ దాకా అందరికీ తెలుసు. సర్వే పనులు మొదలైన నాటి నుంచి అధికార యంత్రాంగానికి సమాచారం ఉంది. కానీ, ఆ భూమిలోనే లే అవుట్ వేసి మల్లన్నసాగర్ బాధితులకు ప్లాట్లు ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించింది. దీంతో రెండోసారి బాధితులకు అన్యాయం జరగనుంది. ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ కింద ఆ సర్వే నంబర్లలో యుద్ధప్రాతిపదికన లేఅవుట్ వేస్తున్నారు. సిమెంటు రోడ్లు నిర్మిస్తున్నారు. డ్రైనేజీ పనులను చేపట్టారు. రూ.కోట్లు ఖర్చు చేస్తున్నారు. ఏడాది క్రితమే సదరు భూమిని సేకరిస్తామని ఎన్ హెచ్?ఏఐ అధికారులు స్పష్టం చేశారు. ఇప్పుడు రూ.కోట్లు ఖర్చు చేయడం వెనుక ఆంతర్యమేమిటి? రీజినల్ రింగ్ రోడ్డు వేసేటప్పుడు అవన్నీ కూల్చేయడం ఖాయం. సేకరించే భూమిని డెవలప్మెంట్ చేయడమంటే బిల్లులు, పర్సంటేజీల కోసమే అనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తుండడం స్థానికంగా దుమారం రేగుతున్నది. సీఎం కేసీఆర్ నియోజకవర్గంలోనే నిధులు దుర్వినియోగం చేసేందుకు అధికారులు, కాంట్రాక్టర్లు కలిసి కుట్ర చేయడం విస్మయపరుస్తున్నది.గ్రీన్ ఫీల్డ్ రీజినల్ ఎక్స్ ప్రెస్ హైవే రీజినల్ రింగ్ రోడ్డులో భాగంగా సిద్ధిపేట జిల్లా గజ్వేల్ మండలం ముట్రాజ్ పల్లి సర్వే నం.326లో 9.28 ఎకరాల కోసం అలైన్మెంట్ మార్చాలని ఏప్రిల్లో సిద్ధిపేట జిల్లా కలెక్టర్కు గజ్వేల్ ఆర్డీవో లేఖ రాశారు. దాన్ని రెఫరెన్స్గా తీసుకొని నేషనల్ హైవేస్ అథారిటీ ఆఫ్ ఇండియా జనరల్ మేనేజర్కి సిద్ధిపేట కలెక్టర్ లేఖ రాశారు. కాళేశ్వరం ప్రాజెక్టులో భాగమైన మల్లన్నసాగర్ రిజర్వాయర్ కోసం తొగుట మండలం వేములఘాట్లో భూములను సేకరించాం. అక్కడ భూములు కోల్పోయిన రైతులకు ఆ స్థలంలో ఆర్ అండ్ ఆర్ కాలనీని ఏర్పాటు చేస్తున్నామని లేఖలో పేర్కొన్నారు. ప్రతిపాదిత స్థలంలో సీసీ రోడ్లు, డ్రైనేజీ పనులు నడుస్తున్నాయి.

# తెలంగాణలో పాఠశాలలకు సెలవు!

**హైదరాబాద్ :**

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా సోమవారం పాఠశాలల బంద్కు అఖిల భారత విద్యార్థి సంఘం (ఏబీవీపీ) ప్రశాంతంగా ముగిసింది. ప్రభుత్వ పాఠశాలలను నిర్వీర్యం చేస్తూ ప్రయివేటు, కార్పొరేట్ శక్తులను ప్రోత్సహిస్తున్న బీఆర్ఎస్ ప్రభుత్వ విధానాన్ని నిరసిస్తూ నేడు రాష్ట్రవ్యాప్తంగా పాఠశాలల బంద్కు పిలుపునిచ్చింది. 'మన ఊరు మన బడి' పేరుతో ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేస్తామనన్న రాష్ట్ర ప్రభుత్వం ఆచరణలో విఫలమైందన్నారు. కొత్త విద్యాసంవత్సరం ప్రారంభమై 20 రోజులు కావస్తున్నా పాఠశాలలకు పుస్తకాలు, యూనిఫారాలు ఇంకా అందలేదన్నారు. ప్రైవేట్ పాఠశాలల్లో ఫీజులు, డొనేషన్లు, పుస్తకాలు, యూనిఫాంల పేరుతో భారీగా డబ్బులు వసూలు చేస్తున్నా ప్రభుత్వం పట్టించుకోవడంలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు.ప్రైవేట్ పాఠశాలల్లో ఫీజుల నియంత్రణ, ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించాలని కోరుతూ బంద్కు పిలుపునిస్తున్నట్లు ఏబీవీపీ రాష్ట్ర కార్యదర్శి చింతకాయల ఝాన్సీ తెలిపారు. రాష్ట్రంలో ఖాళీగా ఉన్న 15 వేల ఉపాధ్యాయ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. డీఎస్సీ, ఎంఈవో పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ విడుదల చేయాలని కోరారు. ప్రైవేటు పాఠశాలల్లో సరైన ఫీజుల అమలుకు ఫీజు నియంత్రణ కమిటీ వేయాలని డిమాండ్ చేశారు. ఈ రోజు జరిగే రాష్ట్ర వ్యాప్త పాఠశాలల సమ్మెకు విద్యార్థులు, తల్లిదండ్రులు మద్దతు ఇవ్వాలని ఈ సందర్భంగా కోరారు

## దళిత బంధు లో ఎస్సీ ఉపకులాలకు 40 శాతం కేటాయించాలి

**జగిత్యాల**



ఎస్సీ ఉపకులాల హక్కుల పోరాట సమితి జాతీయ అధ్యక్షులు బైరి వెంకటేశం ఆదేశాల మేరకు ఎస్సీ ఉపకులాలకు దళిత బందు పథకంలో 40 శాతం కేటాయించాలని డిమాండ్ చేస్తూ సోమవారం రోజున జగిత్యాల జిల్లాలో ఉమ్మడి కరీంనగర్ జిల్లా ప్రధాన కార్యదర్శి మల్యాల శ్రీనివాస్ గోసంగి, ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఉపాధ్యక్షులు కొండ్లేపు అర్జున్ మోచి ఆధ్వర్యంలో ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కి వినతిపత్రం ఇచ్చారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దళితబందు మొదటి విడతలో 59 దళితులలో రెండు కులాలకే న్యాయం జరిగింది తప్ప మిగతా అత్యంత వెనుకబడిన మోచి, హోలియదాసరి, చిందు, డక్కలి, మాష్టిన్, గోసంగి, మాలజంగం, మాలదాసరి, బైండ్ల, మాదసికురువ, గోసంగి, సమగర, బేడ బుడ్గ జంగం, మాంగ్, మహర్, మిత అయ్యాల్వార్ తదితర 57 ఉపకులాలకు ఒక్కశాతం కూడా అందలేదని తీవ్ర అన్యాయం జరిగిందని ఆవేదన వ్యక్తం చేసారు. ప్రస్తుతం అమలుచేస్తున్న రెండవ విడత దళిత బంధు లో ఉపకులాలకు ప్రతి నియోజకవర్గం లో 40 శాతం కేటాయించి ఈ కులాలను ఆదుకోవాలని ప్రభుత్వనికి విజ్ఞప్తి చేస్తూ సమస్య పరిష్కరించని పక్షంలో ఎస్సీ ఉపకులాల హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో 57 దళిత కులాలందరమూ పెద్దఎత్తున ఉద్యమిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ ఉపకులాల నాయకులు తదితరులు పాల్గొన్నారు...

# కుప్పంలో భారీ పేలుడు

**తిరుపతి**

చిత్తూరు జిల్లా కుప్పంలో భారీ పేలుడు సంభవించింది. కొత్తపేట పెద్దపల్లి గంగమాంబ దేవస్థానం వీధిలోని ఓ ఇంట్లో నాటు బాంబు పేలింది. నాటుబాంబుతోపాటు జిలెటిన్ స్టిక్స్ కూడా పేలినట్టు పోలీసులు అనుమానిస్తున్నారు. పేలుడు ధాటికి ఇల్లు పూర్తిగా ధ్వంసమైంది. ఆ ఇంట్లో నివాసం ఉంటున్న మురుగేష్, ధనలక్ష్మి దంపతులు తీవ్రంగా గాయపడ్డారు. స్థానికులు కుప్పం పోలీసులకు సమాచారం అందించి, బాధితులను చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం దంపతుల పరిస్థితి అత్యంత విషమంగా ఉంది.గుర్తు తెలియని దుండగులు ఆ దంపతుల ఇంటి గుమ్మం వద్ద నాటు బాంబు, జిలెటిన్స్టిక్స్ పెట్టి పేల్చినట్లు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. స్థానికుల సమాచారంతో ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. మురుగేష్ ఇంటి వద్ద దుండగులు భారీ పేలుడు జరిపడం వెనుక అసలు కారణం ఏమై ఉంటుందనే అనే కోణంలో పోలీసులు దర్యాప్తు చేపట్టారు. దంపతులను టార్గెట్ చేసిన దుండగులు పేలుళ్లకు పాల్పడ్డారా? లేదా మరైదైనా కారణముందా? అనే కోణంలో కూడా దర్యాప్తు చేస్తున్నారు. ఈ ఘటన స్థానికంగా తీవ్ర కలకలం సృష్టించింది.

## కాంగ్రెస్ ధర్నా

**విశాఖపట్నం**

విశాఖలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ధర్నాకు దిగాయి.సాగరతీరానికి మణిహారంగా నిలుస్తున్న రాజీవ్ స్మృతి భవన్ పేరు మార్పును తీవ్రంగా ఖండిస్తూ ధర్నా చేపట్టారు.రాజీవ్ స్మృతి భవన్ ను ఆర్కేబీచ్ సమీపంలో 2008లో అప్పటి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి రాజశేఖరరెడ్డి ప్రారంభించారు. అప్పటి నుంచి రాజీవ్ గాంధీ జీవిత చరిత్రను ప్రజలకు తెలిసేలా దీన్ని ప్రాచుర్యంలోకి తీసుకొచ్చారు.అయితే ఏపీ ప్రభుత్వం ఈ రాజీవ్ గాంధీ స్మృ తి భవన్ పేరు మార్చాలనే ప్రతిపాద నలు సిద్ధం చేస్తున్న తరుణంలో కాం గ్రెస్ శ్రేణులు ధర్నాకు దిగి తమ ఆందో ళన వ్యక్తం చేశారు.ఏపీ ప్రభుత్వం కక్షపూరిత చర్యల్లో బాగంగానే పేరు మార్చాలని ప్రయత్నిస్తోందని నగర అధ్య క్షులు గొంపా గోవింద్ అన్నారు. కాంగ్రెస్ పార్టీ హాయాంలో వైఎస్ రాజశేఖర్ రెడ్డి సిఎంగా దీన్ని ప్రారం భించారనే అంశాన్ని గుర్తు చేసిన ఆయన తన తండ్రి వైఎస్సార్ పేరుతో అధికారంలోకి వచ్చిన జగన్ అప్పటి కాంగ్రెస్ పార్టీ ప్రారంభించిన రాజీవ్ స్మృతి భవన్ పేరు మార్చడం సరికాద ని అన్నారు.తక్షణమే ప్రభుత్వ ప్రతిపా దనలు వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## 60కు చేరిన టమాటా

**హైదరాబాద్:**

టమాట ధరలు చుక్కలు చూపిస్తున్నాయి. మార్కెట్లో టమాటను కొనాలంటేనే భయపడే పరిస్థితి వచ్చింది. ఈ నెల మొదటి వారంలో రూ. 15 నుంచి రూ. 20 మధ్య ఉన్న కిలో టమాట ధర, నెల మధ్యలో ఏకంగా రూ. 60 వరకు చేరుకుంది. ఇక తాజాగా అయితే ఏకంగా రూ. 80కి చేరుకుంది. దీంతో కొనుగోలుదారులు టమాట అంటేనే భయపడే పరిస్థితి వచ్చింది. ఇదిలా ఉంటే రానున్న రోజుల్లోనూ టమాట ధరలు పెరగడం తప్ప తగ్గే అవకాశం లేదని అంచాన వేస్తున్నారు. త్వరలోనే కేజీ టమాట రూ. 100 దాటడం ఖాయమనే వాదనలు వినిపిస్తున్నాయి.ఒక్కసారిగా టమాట ధర ఇంతల పెరగడానికి సరఫరా లేకపోవడమే కారణంగా చెబుతున్నారు. మార్కెట్లో డిమాండ్కు తగ్గ సరఫరా లేకపోవడం వల్లే టమాట ధరలు ఇలా ఒక్కసారిగా పెరగడానికి కారణంగా తెలుస్తోంది. అయితే.. గత నెలలో మాత్రం టమాట ధరల పరిస్థితి పూర్తి భిన్నంగా ఉంది. టమాట ధర చాలా తక్కువగా ఉంది. దీంతో రైతులు మార్కెట్లలోనే టమాటను పడేశే పరిస్థితి వచ్చింది. అయితే తాజాగా ఒక్కసారిగా పరిస్థితులు మారిపోవడం గమనార్హం. ఇదిలా ఉంటే కేవలం టమాట మాత్రమే కాకుండా ఇతర కూరగాయల ధరలు కూడా ఆకాశాన్ని అంటుతున్నాయి. కిలో చిక్కుడు రూ. 90 పలకడం గమనార్హం. కర్నూలులో తాజాగా కిలో టమాట రూ. 80 పలకగా, చిక్కుడు రూ. 90 పలికింది. పచ్చిమిర్చి ధర కూడా మండిపోతోంది

## అనిల్ అంత దరిద్రపు ఎమ్మెల్యే ఎవరూ లేరు

**నెల్లూరు**

మాజీ మంత్రి నెల్లూరు నగర ఎమ్మెల్యే అనిల్ కుమార్ యాదవ్ పై తెలుగుదేశం పార్టీ నగరి ఇంచార్జ్ కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి తీవ్ర పదజాలంతో విరుచుకుపడ్డారు. జిల్లాలో నేనే మగాడిని నేనే పోరాడుతున్న అని అనీల్ అనుకుంటున్నాడని కానీ అనీల్ అంత దరిద్రపు ఎమ్మెల్యే ఎవరు లేరన్నారు. నెల్లూరు నగరంలో టీడీపీ అభ్యర్థిగా ఎవరు పోటీ చేసిన 50 వేల మెజారిటీ తో ఒడిపోతావ్ అని శ్రీనివాస్ రెడ్డి జోష్యం చెప్పారు.మొన్నేమో రాజమాత అన్నవ్ మళ్లీ మహారాణి అన్నవ్. నీకు దమ్ముంటే వారు ఎవరో బయట పెట్టాలని డిమాండ్ చేశారు.రాజమాత ఎవరో చెప్పలేక అనిల్ పారిపోయి ప్యాంటు తడుపుకున్నాడన్నారు.నన్ను కుంటి వాడ్ని చేసింది నువ్వే. నిన్ను ఊరికే వదలను. నువ్వు నన్ను కార్ తో తొక్కిస్తే నేను నిన్ను రోడ్డు రోలర్ తో తొక్కించే రోజులు దగ్గర లోనే ఉన్నాయని హెచ్చరించారు.అనీల్ చేసిన దోపిడీ... అవినీతి పై నేను చర్చకు సిద్ధం. నువ్వు మగాడివైతే టైమ్ చెప్పాలని డిమాండ్ చేశారు.ఉన్నత చదువులు చదివి సిగ్గ లేకుండా పవిత్ర శాసనసభలో జిప్పు విప్పిన ఎమ్మెల్యే వి నువ్వు... ఓటమితో నీ చరిత్ర నెల్లూరులో ఇక ముగిసిపోవడం ఖాయం అన్నారు.

# 30న పోడు భూముల పంపిణీ

**హైదరాబాద్ :**

పోడు భూములకు పట్టాలు పంపిణీ చేసేందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టింది. రాష్ట్రంలో జూన్ 30వ తేదీ నుంచి ఆదివాసీ గిరిజనులకు పోడు భూముల పట్టాలను పంపిణీ చేయాలని ముఖ్యమంత్రి కె. చంద్రశేఖర్ రావు నిర్ణయించారు. పోడు పట్టాల పంపిణీ కార్యక్రమాన్ని కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా కేంద్రం నుండి అదే రోజు సీఎం కేసీఆర్ లాంఛనంగా ప్రారంభించనున్నారు రాష్ట్ర మంత్రులు, బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు వారి వారి జిల్లాలు, నియోజకవర్గాల్లో అదే రోజు పోడు పట్టాల పంపిణీ కార్యక్రమాన్ని రాష్ట్రవ్యాప్తంగా చేపట్టనున్నారు. పోడు పట్టాల పంపిణీ చేశాక.. వీరికి కూడా రైతుబంధు అందించనున్నారు. ఈ నెల 24 నుంచే పోడు భూముల పట్టాల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించాలని ప్రకటించినప్పటికీ.. కొన్ని అనివార్య కారణాలతో ఈ నెల 30 తేదీన పట్టాలు ఇవ్వాలని రీ షెడ్యూల్ చేశారు. జాతీయ ఎన్నికల కమిటీ రాష్ట్రంలో పర్యటిస్తుండడం, అందుకు సంబంధించి నిన్న ఇవ్వాల జిల్లా కలెక్టర్లకు శిక్షణాతరగుతులు నిర్వహిస్తుండడం.. అదే సందర్భంలో ఈ నెల 29న బక్రీద్ పండుగ కూడా ఉన్నాయి. ఈ కారణాలతో తొలుత ప్రకటించిన కార్యక్రమాన్నిజూన్ 30కి మార్పు చేసినట్లు అధికారులు తెలిపారు. జూన్ 30న నూతనంగా నిర్మితమైన ఆసిఫాబాద్ జిల్లా సమికృత కలెక్టరేట్ కార్యాలయం, జిల్లా ఎస్పీ కార్యాలయాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి కె. చంద్రశేఖర్ రావు ప్రారంభించనున్నారు. ఇప్పటికే ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా పరిధిలోని నిర్మల్ మంచిర్యాల జిల్లాల కొత్త కలెక్టరేట్లు, ఎస్పీ కార్యాలయాలను ప్రారంభించారు. తాజాగా మిగిలిన ఆసిఫాబాద్ జిల్లా కలెక్టరేట్ ఎస్పీ కార్యాలయాన్ని ఈనెల 30న ప్రారంభించి బహిరంగ సభలో పాల్గొననున్నారు.పోడు పట్టాలు పొందిన వారికి సాధారణ రైతుల మాదిరిగానే రైతు బంధు పథకం కింద ఆర్థిక సాయం అందించాలని సీఎం కేసీఆర్ ఇదివరకే స్పష్టం చేశారు. ఇందుకు సంబంధించి ప్రభుత్వమే బ్యాంకు అకౌంట్‌ను తెరిచి పోడు భూముల పట్టాల యాజమానులకు నేరుగా వారి ఖాతాల్లో రైతు బంధును జమ చేస్తుందని తెలిపారు. పోడు పట్టాలు అందుకున్న గిరిజన రైతుల బ్యాంకు అకౌంట్ల వివరాలను ఆర్థిక శాఖకు అందజేయాలని, దానిపై చర్యలు తీసుకోవాలని గిరిజన సంక్షేమ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్‌ను, ఆ శాఖ అధికారులను ముఖ్యమంత్రి కేసీఆర్ ఆదేశించారు. రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు 4లక్షల ఎకరాలకు పైగా 1.55 లక్షల మంది గిరిజనులకు పోడు భూములకు పట్టాలు పంపిణీ చేయనున్నారు. గ్రామ, మండల, డివిజన్, జిల్లాస్థాయిలో పరిశీలన జరిగింది. ఇందుకు సంబంధించి పట్టాలను కూడా అధికారులు సిద్ధం చేశారు.

# 10 రోజుల్లో గులాబీ అభ్యర్థులు

**హైదరాబాద్ :**

తెలంగాణ రాజకీయాలు హస్తినకు చేరాయి. ఎత్తులు, పై ఎత్తులతో ఢిల్లీ కేంద్రంగా పార్టీలన్నీ చక్రం తిప్పు తున్నాయి. డీ యాక్టివ్ అయిన తెలంగాణ నేతలను రీఛార్జ్ చేయడానికి బీజేపీ అధిష్టానం రంగంలో దిగింది. అటు చేరికలు, విలీనాలపై కాంగ్రెస్ కూడా స్పీడు పెంచుతోంది. పథకాలతో దూకుడు పెంచిన బీఆర్ఎస్ కూడా జాతీయ స్థాయిలో జరుగుతున్న పరిణామాలపై ఫోకస్ పెంచుతూ కేటీఆర్‌ను రంగంలో దింపిందిగులాబీ బాస్ ఎన్నికలకు సమాయత్తమవుతున్నారు. హ్యాట్రిక్ కొట్టడమే లక్ష్యంగా వ్యూహాత్మకంగా ముందుకు వెళ్తున్నారు. ప్రతిపక్షాల ఊహకందని రీతిలో.. పక్కా ప్లాన్‌తో.. ఎన్నికలకు సిద్ధమవుతున్నారు. ఇప్పటికే నియోజకవర్గాల వారీగా సర్వేలు నిర్వహించిన సీఎం కేసీఆర్.. అన్నిపార్టీల కంటే ముందుగానే ఎన్నికల అభ్యర్థులను ప్రకటించడానికి సర్వం సిద్ధం చేసుకున్నారు. ఎప్పుడన్నా ఎన్నికలు వచ్చే అవకాశం ఉన్నందున.. ముందుగానే అభ్యర్థుల జాబితాను రెడీ చేశారు. వారం, పది రోజుల్లోనే.. మొత్తం అభ్యర్థులను ప్రకటించేందుకు గులాబీ బాస్ సిద్ధమవుతున్నారు. 2018లో ముందస్తు అసెంబ్లీ ఎన్నికలకు వెళ్లిన కేసీఆర్.. ప్రభుత్వ రద్దు ప్రకటనతో పాటే.. అభ్యర్థుల పేర్లను కూడా ప్రకటించారు. అప్పుడు ఎన్నికలకు మూడు నెలల ముందే.. ఒకేసారి 105 మంది జాబితాను విడుదల చేయడం సంచలనం సృష్టించింది. తరహాలో.. ఇప్పుడు కూడా.. ఈసారి అసెంబ్లీ ఎన్నికలకు ముందే అభ్యర్థులను ప్రకటించేలా కేసీఆర్ కసరత్తు చేశారు. వారం, పది రోజుల్లోనే.. అందరు అభ్యర్థులను ప్రకటించేందుకు రెడీ అవుతున్నారు. అప్పటిలాగానే ఇప్పుడు కూడా వారం, పదిరోజుల్లో.. మొత్తం 119 మంది అభ్యర్థులను ప్రకటించనున్నారు గులాబీ బాస్. ఇంకా ఈ సారి కూడా ఎలాంటి పొత్తులు లేకుండానే.. సింగిల్‌గానే ఎన్నికలకు వెళ్లేందుకు కేసీఆర్ ప్లాన్ చేశారు. అలానే.. 80 నుంచి 90 శాతం సిట్టింగ్స్‌కే అవకాశం కల్పిస్తు న్నారు. ఇక 8 నుంచి 15 మందిని మార్చే ఛాన్స్ ఉంది. సర్వేల ఆధారంగా గులాబీ బాస్ ఈ నిర్ణయం తీసుకున్నట్లుగా తెలుస్తోంది.కాగా, ముందుగానే అభ్యర్థులను ప్రకటించడం వెనుక.. గులాబీ బాస్ పెద్ద ప్లానే ఉందట..! వచ్చే ఎన్నికల్లో పోటీ కోసం బీఆర్ఎస్‌లో తీవ్రపోటీ నెలకొనడం, సిట్టింగ్ ఎమ్మెల్యేల్లో పనిమంతులకే తిరిగి టికెట్ దక్కుతుందని ఇప్పటికే స్పష్టత నిచ్చారు. చివరి నిమిషంలో టిక్కెట్లు ఖరారు చేస్తే అసంతృప్తి ప్రభావం చూపిస్తుంది. ఎన్నికల ముందు.. టికెట్ దక్కని వారు తిరుగుబాటు చేసి రెబల్స్‌గా మారి వేరే పార్టీల్లో చేరిపోవడం, అంతర్గత విబేధాలు లాంటివి సర్వసాధారణమే. అయితే.. ఈసారి ఇలాంటివాటికి చోటివ్వకుండా ఉండేందుకే.. కేసీఆర్.. ముందుగానే వ్యూహాత్మకంగా అభ్యర్థులను ప్రకటిం చబోతున్నారట. బీఆర్ఎస్ నుంచి ఇతర పార్టీల్లోకి వెళ్లే అవకాశమున్న నేతల జాబితా సిద్ధంగా ఉందని.. వారిని వీలైనంత వరకూ బుజ్జగించడానికి.. లేకపోతే.. వెళ్లిపోయినా ప్రభావం లేకుండా చేయడానికి కేసీఆర్ ప్లాన్ చేసుకుంటున్నారు

# రైతుల ఖాతాల్లోకి డబ్బులు

**హైదరాబాద్ :**

అన్నదాతలకు ప్రతి సీజన్‌లో అందిస్తున్న పంట పెట్టుబడి సాయం తెలంగాణ ప్రభుత్వం విడుదల చేసింది. వానాకాలం సీజన్‌కు సంబంధించి రైతు బంధు సాయాన్ని జూన్ 26 నుంచి రైతుల ఖాతాల్లో జమ చేస్తోంది. ఇక.. ఈ ఏడాది 70 లక్షల మంది రైతులకు రైతుబంధు అందనున్నట్లు కేసీఆర్ సర్కార్ తెలిపింది. గతేడాది కంటే 5 లక్షలమంది కొత్త లబ్దిదారులు పెరగనున్నట్లు వెల్లడించింది. అలాగే.. లక్షా 50 వేల మంది పోడు భూముల రైతులకు చెందిన సుమారు 4 లక్షల ఎకరాలకు కూడా రైతుబంధు జమ కానున్నట్లు తెలంగాణ ప్రభుత్వం ప్రకటించింది. ఈ వానాకాలం సీజన్‌లో మొత్తం 7,720 కోట్ల నిధులు రైతుల ఖాతాల్లో జమ కానున్నట్లు తెలుస్తోంది. అయితే.. ఈ ఏడాది లబ్దిదారులు పెరగటంతో గతంలోకన్నా ప్రభుత్వంపై సుమారు 300 కోట్ల అదనపు భారం పడనుంది. 11వ విడతతో రైతుల ఖాతాల్లో ఇప్పటివరకు జమ అయిన రైతు బంధు నిధులు 72వేల 910 కోట్లకు చేరనున్నాయి. కోటి 54 లక్షల ఎకరాలకు సాయం అందుతోందని తెలంగాణ ప్రభుత్వం వెల్లడించింది.వానాకాలం రైతుబంధు నిధులు విడుదల చేస్తున్న నేపథ్యంలో తెలంగాణ రైతాంగం పక్షాన సీఎం కేసీఆర్‌కు ధన్యవాదాలు తెలిపారు వ్యవసాయ శాఖ మంత్రి నిరంజన్‌రెడ్డి. గతంలో మాదిరిగానే ఎకరాల వారీగా రైతుల ఖాతాల్లో రైతు బంధు డబ్బులు జమ అవుతున్నాయన్నారు. ఈ సారి కొత్తగా రైతుబంధు సాయం తీసుకోనున్న రైతులు.. బ్యాంకు అకౌంటు వివరాలతో.. స్థానిక వ్యవసాయ శాఖ అధికారులను సంప్రదించాలని సూచించారు. ఈ సందర్భంగా.. దేశంలో ఏడాదికి ఎకరాకు 10 వేలు సాయం అందిస్తున్న ఏకైక రాష్ట్రంగా తెలంగాణ చరిత్ర సృష్టిస్తోందన్నారు. రైతులు, వ్యవసాయం పట్ల సీఎం కేసీఆర్‌కు ఉన్న ఆప్యాయతకు.. రైతుబంధు, రైతుభీమా, 24 గంటల ఉచిత కరెంట్, సాగునీటి సరఫరానే నిదర్శనాలని గుర్తు చేశారు నిరంజన్‌రెడ్డి. కాళేశ్వరంతో ఒక్క ఎకరా సాగులోకి రాలేదని విమర్శలు చేస్తున్న విపక్షాలు.. తమిళనాడు, కర్ణాటక, కేరళ రాష్ట్రాలు బియ్యం సరఫరా చేయాలని ప్రభుత్వానికి రాసిన లేఖలు చూసి కళ్లు తెరవాలన్నారు. బియ్యం సరఫరాపై కేంద్రం చేతులు ఎత్తేస్తే పొరుగు రాష్ట్రాలు తెలంగాణ వైపు చూస్తున్నాయని చెప్పారు. ఎన్ని ఇబ్బందులు ఎదురైనా రైతుల సంక్షేమమే ధ్యేయంగా సీఎం కేసీఆర్ పథకాలను కొనసాగిస్తున్నారని తెలిపారు. ఖర్చు ఎంతయినా రైతు నష్టపోకూడదన్నదే కేసీఆర్ ఆలోచన అన్నారు మంత్రి నిరంజన్‌రెడ్డి.మొత్తంగా? ఆలస్యంగా తొలకరి జల్లులు మొదలు కావడంతో రైతులు వ్యవసాయ పనులు ముమ్మరం చేస్తున్నారు. ఈ క్రమంలో.. విత్తనాలు, ఎరువులు సమకూర్చుకుంటున్న రైతులకు రైతు బంధు సాయం ఖాతాల్లో జమ అవుతుండటం కాస్తా ఊరటనిస్తోంది.

# న్యాయ పోరాటానికి సిద్ధమవుతున్న రెజ్లర్లు

**న్యూఢిల్లీ:**

ఇకపై వీధి పోరాటాలు ఉండబోవని చెప్పేశారు రెజ్లర్లు. న్యాయ పోరాటం ద్వారానే తేల్చుకుంటామని ప్రకటిం చేశారు. రోడ్లపై ధర్నాలు, నిరాహార దీక్షలు చేయకుండా న్యాయస్థానాల నుంచే పోరాడాలని నిర్ణయించుకున్నారు. ఇదే విషయాన్ని మహిళా రెజ్లర్లు ప్రకటించారు. బీజేపీ ఎంపీ, భారత రెజ్లింగ్ సమాఖ్య అధ్యక్షుడు బ్రిజ్ భూషణ్ తమపై లైంగిక వేధింపులకు పాల్పడ్డారని ఆరోపించి, దేశవ్యాప్తంగా నిరసన ఉద్యమాన్ని తీసుకొచ్చారు రేజ్లర్లు. ఐదు నెలల పాటు వివిధ మార్గాల్లో పారాటం జరిగిన వారంతా తమ నిర్ణయాన్ని మార్చుకు న్నారు. అయితే బ్రిజ్ భూషణ్ శరణ్ సింగ్‌పై చార్జిషీట్ దాఖలు చేస్తామని ఇచ్చిన హామీని ప్రభుత్వం నెరవేర్చిందని వినేశ్ ఫోగట్, సాక్షి మాలిక్, బజరంగ్ పునియాలు ట్వీట్లు చేశారు."జూన్ 7వ తేదీన జరిగిన సమావేశంలో మహిళా రెజ్లర్లపై లైంగిక వేధింపుల విషయంలో ఇచ్చిన హామీలను కేంద్ర ప్రభుత్వం అమలు చేసింది. ఈ మేరకు దిల్లీ పోలీసులు ఆరుగురు మహిళా రెజ్లర్లు దాఖలు చేసిన ఎఫ్ఐఆర్ ఆధారంగా దర్యాప్తు పూర్తి చేసి జూన్ 15వ తేదీన ఛార్జిషీట్ దాఖలు చేశారు. తమకు న్యాయం జరిగే వరకు ఈ పోరాటం కోర్టులో కొనసాగుతుందన్నారు. వీధుల్లో కాదు. మాకు హామీ ఇచ్చిన ప్రకారం.. జులై 11వ తేదీన జరగనున్న భారత రెజ్లింగ్ సమాఖ్య ఎన్నికల ప్రక్రియ ప్రారంభం అయింది. ఈ విషయంలో ప్రభుత్వం వాగ్దానాల అమలు కోసం వేచి చూస్తాం" అని రెజ్లర్లు ట్విట్టర్ పోస్టులు పెట్టారు. తనపై వచ్చిన అన్ని ఆరోపణలను బ్రిజ్ భూషణ్ సింగ్ తిరస్కరించారు. నేరం రుజువు అయితే మూడేళ్ల జైలు శిక్ష పడే అవకాశం ఉంది. ఎంపీ బ్రిజ్ భూషణ్ పోలీసులకు సహకరిస్తూనే ఉంటారని, కోర్టు నిర్ణయాన్ని గౌరవిస్తారని ఆయన సహాయకుల్లో ఒకరు తెలిపారు. అయితే ఆసియా క్రీడలు, ప్రపంచ ఛాంపియన్ షిప్ సెలక్షన్ ట్రయల్స్ లో ఆరుగురు రెజ్లర్లకు మినహాయింపు ఇవ్వడాన్ని తప్పుబట్టిన ప్రముఖ రెజ్లర్ యోగేశ్వర్ దత్ వ్యాఖ్యలను ఖండించారు. ప్రస్తుతం నిరసన తెలుపుతున్న స్టార్ రెజ్లర్లు. తాము స్వతహాగా ట్రయల్స్ నుంచి మినహాయింపు కల్పించమని ఎవరినీ కోరలేదని.. ఒకవేళ అలా డిమాండ్ చేశామని నిరూపిస్తే పూర్తిగా రెజ్లింగ్ ఆట నుంచి తప్పుకుంటామని రెజ్లర్లు తేల్చి చెప్పారు.

# ఏపీలో శాంతిభద్రతల తీరుపై టీడీపీ కొత్త ప్రచారఉద్యమం !

**గుంటూరు :**

'నాలుగేళ్ల నరకం' అనే పేరుతో టీడీపీ కొత్త ప్రచార కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. ఈ మేరకు తెలుగుదేశం పార్టీ అధినేత శ్రీ నారా చంద్రబాబు నాయుడు ట్విట్టర్ వేదికగా వీడియో రిలీజ్ చేశారు. రానున్న రోజుల్లో గల్లీ నుండి పట్టణాల వరకు ప్రజలకి జరిగిన అన్యాయాన్ని, వైఎస్ఆర్సీపీ నాయకుల అక్రమాలను ఎత్తి చూపే విదంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు.గత నాలుగేళ్లుగా వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పాలనలో ప్రజలు పడుతున్న ఇబ్బందులను తెలియచేయడం ఈ "నాలుగేళ్ల నరకం" కార్యక్రమం ముఖ్య ఉద్దేశం. ఈ కార్యక్రమం దాదాపు నెల రోజుల పాటు సాగనుంది. దీనిలో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు నిరసన కార్యక్రమాలు చేపట్టనున్నారు. గత నాలుగేళ్లుగా వైసీపీ పాలనలో ప్రజలకు జరిగిన అన్యాయాన్ని చూపుతూ జనంలోకి మరింత విసృతంగా తీసుకెళ్ల నున్నారు. సోమవారం ఉదయం తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్ర బాబు నాయుడు గారు ట్విట్టర్ వేదికగా ఈ ప్రచార కార్యక్రమానికి సంబంధించిన వీడియోను ప్రజలకు షేర్ చేశారు. ఈ ప్రచార కార్యక్రమంలో రంగాలవారీగా నలభైఏళ్లు రాష్ట్రాన్ని వెనక్కి ఎలా నెట్టారో చూపిస్తూ.. ప్రజల వద్దకు తీసుకెళ్ల నున్నారు. క్యాంపెయిన్‌లో భాగంగా తొలి రోజు చంద్రబాబు 'ఇది రాష్ట్రమా....? రావణ కాష్ఠమా..?' అంటూ మహిళలపై జరుగుతున్న అత్యాచారాలు, దాడులు గురించి ప్రశ్నిస్తూ... వీడియో రిలీజ్ చేశారు. ఏపీలో రెండు ప్రధాన పార్టీల మధ్య సోషల్ మీడియా ప్రచారం కొత్త పుంతలు తొక్కుతోంది. వై ఏపీ నీడ్స్ జగన్ పేరుతో వైసీపీ కొత్త ప్రచార కార్యక్రమం ప్రారంభించనున్నారు. దీని కౌంటర్ గా టీడీపీ నాలుగేళ్ల నరకం సిరీస్ ను ప్లాన్ చేస్తున్నట్లుగా చెబుతు న్నారు. ఏపీలో శాంతి భద్రతలు సరిగ్గా లేవని. ఏ వర్గం ప్రజలకూ సరైన భద్రత లేదని విపక్ష పార్టీల నేతలు కొంత కాలంగా ఆరోపణలు గుప్పిస్తున్నారు. ఈ క్రమంలో జరిగిన దాడులు, దౌర్జన్యాలన్నింటినీ ఇలా సోషల్ మీడి యాలో ప్రచారం చేయాలనుకుం టన్నట్లుగా తెలుస్తోంది.

# ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సమస్యలను పరిష్కరించండి

**మంథని**

తెలంగాణ ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో సోమవారం మంథని తాహసిల్దార్ కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా విశ్రాంత ఉద్యోగుల సంఘం నాయకులు మాట్లాడుతూ రాష్ట్రంలో అత్యంత పెద్ద సంఖ్యలో సభ్యత్వం కలిగి ఉన్న తమ సంఘం 1983లో స్థాపించబడినదని, రాష్ట్రమంతటా విస్తరించబడిన 33 జిల్లాల జిల్లా శాఖలు, 262 మండల శాఖలు కలిగి ఉన్న ఏకైక సంఘం తమదేనని అన్నారు.హైదరాబాద్ బడి చొడి లో సొంత రాష్ట్ర సంఘ భవనంతో పాటు జిల్లా మండల శాఖలో 100 సొంత భవనాలు కలిగి ఉన్నాయన్నారు. అనునిత్యం విశ్రాంత ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి సంక్షేమానికి కృషి చేస్తూ ఎన్నో ప్రజాహిత సామాజిక కార్యక్రమాలను కూడా నిర్వహిస్తున్న ఏకైక పెన్షనర్ల సంఘం అన్నారు. పెన్షనర్లు వివిధ అనారోగ్య కారణాలతో ఆసుపత్రులలో లక్షల రూపాయల బిల్లులు చెల్లించవలసి వస్తున్నందున 1వ పి.ఆర్.సి. సిఫారసులకు అనుగుణంగా పెన్షనర్ల మూల వేతనము నుండి 1% మినహాయించి పూర్తి స్థాయిలో ఈ హెచ్ ఎస్ అమలు పరచాలని ప్రభుత్వాన్ని కోరారు. పెన్షనర్ల నుండి కమ్యుటేషన్ ద్వారా పొందిన మొత్తమును 15 సం.ల (180వాయిదాల లో) వరకు మినహాహించబడుచున్నది. ఇది చాలా కాలము క్రితమే చేయబడిన లెక్కల ప్రకారము మినహాయించబడుచున్నది. ప్రస్తుత వడ్డీ రేట్లు, ద్రవ్యోల్బణము, జీవనవ్యయమ తదితర అంశాలను పరిగణలోనికి తీసుకొని అట్టి రికవరీ కాలాన్ని 12 సం.లకు తగ్గించాలని విజ్ఞప్తి చేశారు. రెండవ పిఆర్సి నియమించి 1-7-23 నుండి అమలు పరచి ఐ అర్ చెల్లించులన్నారు. పెండింగ్ లో ఉన్న రెండు డిఆర్ లు చెల్లించలన్నారు. నెలల తరబడి ఇ-కుబేర్ లో పెండింగ్లో ఉన్న బిల్లులను వెంటనే చెల్లించాలని కోరారు. ప్రతినెలా మొదటి తేదీన పెన్షన్లు తప్పనిసరిగా చెల్లించలని అన్నారు. తెలంగాణ విశ్రాంత ప్రభుత్వ ఉద్యోగుల సంఘంలో 85% పెన్షన్లు సభ్యులుగా ఉన్నందువలన సంఘానికి ప్రభుత్వ గుర్తింపు ఇవ్వాలని ప్రభుత్వ ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు మార్పాక సత్యనారాయణ, కార్యదర్శి తనుగుల విజయకుమార్, కోశాధికారి కొమురోజు శ్రీనివాస్, పెద్దపల్లి జిల్లా అసోసియేషన్ ప్రెసిడెంట్ చంద్రుపట్ల సుధాకర్ రెడ్డి, ప్రతినిధులు శశికళ, ఖాజా మొహీనుద్దీన్, అవదానుల మోహన్ శర్మ, కొంతం రామ్ కిషన్, చంద్రుపట్ల పాండురంగారెడ్డి, రాంపల్లి ప్రకాష్, వొల్లాల శంకర్ లింగం, రామడుగు మారుతీ రావు, పెండ్యాల తిరుమలయ్య, కుక్కడపు రామయ్య, పోచం, రేపాల సత్యనారాయణ, పురుషోత్తం పల్లి సత్యనారాయణ లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

# మావోయిస్టుల సమాచారం ఇవ్వండి... గిఫ్ట్ తీసుకోండి

**ఖమ్మం:**

తెలంగాణలో మావోయిస్టుల కోసం వేట కొనసాగుతోంది. మావోయిస్టు పార్టీకి చెందిన నక్సలైట్ల కోసం తెలంగాణ సరిహద్దు రాష్ట్రాలైన చత్తీస్ గడ్, మహారాష్ట్రాల్లోని అటవీ ప్రాంతాల్లో మావోయిస్టుల కోసం కూంబింగ్ ఆపరేషన్ నిర్వహిస్తున్నారు. సరిహద్దు అటవి గ్రామాల్లోకి మావోయిస్టులు వస్తున్నారన్న సమాచారంతో పోలీసులు రంగంలోకి దిగారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా, ఉమ్మడి వరంగల్ జిల్లా, ఉమ్మడి ఖమ్మం జిల్లా సరిహద్దు అటవీ ప్రాంతాలలో పెద్ద ఎత్తున పోలీసులు అటవీ ప్రాంతాలను జల్లెడ పడుతున్నారు. ఇక ఏకంగా మావోయిస్టుల కోసం గాలిస్తున్నారు. ఇందులో భాగంగా భద్రాద్రి పోలీసులు దూకుడు పెంచారు. భద్రాద్రి జిల్లాలోని గుత్తి కోయల గ్రామాల్లో ఇంటింటికీ తిరుగుతూ సమాచారం ఇవ్వాలని కోరుతున్నారు. స్వయంగా ఐపీఎస్ స్థాయి అధికారులు రంగంలోకి దిగారు. పక్కా ప్లాన్‌తో ముందుకు కదులుతున్నారు.గడప గడపకు వెళ్లి "సమాచారం మాకు ? బహుమతి మీకు" అని డోర్ స్టికర్స్ అతికిస్తున్నారు. దుమ్ముగూడెం మండలంలో పలు గుత్తి కోయలు గ్రామాల్లో భద్రాచలం ఏఎస్పీ పరితోష్ పంకజ్,స్పెషల్ పార్టీ పోలీసులతో కలిసి ఇంటింటికీ తిరుగుతూ ఈ ప్రచారం చేస్తున్నారు. మావోయిస్టులు అభివృద్ధి నిరోదకలుగా మారి సంఘ వ్యతిరేక కార్యకలాపాలు చేస్తూ అమాయకపు ఆదివాసీలను దోచుకుంటున్నారని, వివిధ రకాలుగా భయపెడుతూ అభివృద్ధికి ఆదివాసీలను దూరం చేస్తున్నారనీ ప్రచారం నిర్వహిస్తున్నారు. తమకు వారి వివరాలను అందించాలని భద్రాచలం ఏఎస్పీ పరితోష్ పంకజ్ తెలిపారు. మావోయిస్టు పార్టీ వారి సిద్ధాంతాల పేరిట అమాయకపు ఆదివాసీ ప్రజలను వారి వైపు తిప్పుకునే ప్రయత్నం చేస్తున్నారని.. ఆదివాసీ ప్రజలు ప్రశాంతమైన జీవనం గడపాలని కోరుకుంటున్నారు.. ప్రజలు ఎవ్వరూ కూడా మావోయిస్టులకు భయపడ కుండా మావోయిస్టుల సమా చారం ఇవ్వాలని కోరుతున్నారు. డోర్ స్టికర్స్ పై ఉన్న ఫోన్ నెంబర్స్ కు ఫోన్ చేసి సమాచారం ఇస్తే తగు బహుమతి ఇస్తామని తెలిపారు. ఇటీవల మావోయిస్టు కార్యకలాపాల పెరుగుతున్న నేపథ్యంలో..సరిహద్దు ప్రాంతం, గొత్తి కోయల గ్రామాలపై పోలీసులు నిఘా పెంచారు పోలీసులు.

# లాభాల బాటలో కాకినాడ కో-ఆపరేటివ్ టౌన్ బ్యాంక్

**కాకినాడ**

కాకినాడ కో అపరేటివ్ టైన్ బ్యాంక్ చైర్మన్ చిట్టూరి రవీంద్ర మాట్లాడుతూ 1980 సంవత్సరంలో కాకినాడ రామారావుపేట ప్రధాన కార్యాలయంగా ప్రారంభించబడి 18 శాఖలతో 43 సంవత్సరములు విజయవంతంగా పూర్తి చేసుకుని 44 సంవత్సరంలో అడుగుపెడుతున్న ది కాకినాడ కో ఆపరేటివ్ టౌన్ బ్యాంకు .లాభాల బాటలో పయనిస్తోందని బ్యాంక్ చైర్మన్ చిట్టూరి రవీంద్ర తెలిపారు. సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ,గత ఆర్థిక సంవత్సరం లావాదేవీల నివేదికను వెల్లడించారు. రాష్ట్రవ్యాప్తంగా 46 సహకార కో-ఆపరేటివ్ బ్యాంకులు ఉండగా కాకినాడ కో ఆపరేటివ్ టౌన్ బ్యాంకు 1722 కోట్ల రూపాయల టర్నోవర్ సాధించి ద్వితీయ స్థానంలో నిలిచిందన్నారు. బ్యాంకు డిపాజిట్లు 2023 మార్చి 31 నాటికి 1039 కోట్ల 13 లక్షలు ఉండగా, రుణాలను 682.82కోట్లు ఇచ్చామని,అలాగే గవర్నమెంట్ సెక్యూరిటీ ఇన్వెస్ట్మెంట్లు 444.56 కోట్లు ఉన్నాయని తెలిపారు. మార్చి 31 నాటికి 52,728మంది సభ్యులు 29. 89 కోట్లు వాటా ధనం కల్గి ఉన్నారని తెలిపారు. బ్యాంకు సొంత నిధులు 159. 79 కోట్లు కలిగి ఉందని రవీంద్ర తెలిపారు.సిఆర్ఏఆర్ రిజర్వ్ బ్యాంకు సూచనల మేరకు 14.64 శాతం ఉండగా ఇప్పుడిది 17. 21% కి చేరిందన్నారు. సభ్యులకు ఈ సంవత్సరం 15% డివిడెంట్ ఇచ్చుటకు పాలకవర్గం ఆమోదించిందని తెలిపారు. అర్బన్ బ్యాంకులకు డిపాజిట్ ఆధారంగా టైర్ 3 బ్యాంక్ గా గుర్తించారని రవీంద్ర హర్షం వ్యక్తం చేశారు. బ్యాంకు డిపాజిట్లు వెయ్యి కోట్లు నుండి పదివేల కోట్లు లోపు ఉంటే ఈ ర్యాంక్ ఇస్తారని తెలిపారు.

# లక్ష్మీ నర్సయ్య కు పరామర్శల వెల్లువ

**కమాన్ పూర్**

రోడ్డు ప్రమాదానికి గురైన గోదావరి ఖని కి చెందిన బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు దేవి లక్ష్మి నర్సయ్య ను పలు పార్టీల, సంఘాల నాయకులు పలువురు పరామర్శించారు. తన వ్యక్తిగత పనులు ముగించుకొని శనివారం రాత్రి ఇంటికి వెళ్తుండగా రోడ్డు ప్రమాదానికి గురై గోదావరిఖని లక్ష్మి నగర్ లో గల ఓ ప్రైవేట్ హాస్పిటల్ లో చికిత్స పొంది ఇంటికి వచ్చిన ఆయన ఆదివారం ఉదయం పలువురు ఇంటికి వెళ్లి పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిం చారు. ప్రమాదం కు గురైన విషయం తెలియగానే అభిమానంతో ఇంటికి వచ్చి పరామర్శించిన వారికి లక్ష్మి నరసయ్య కృతజ్ఞతలు తెలిపారు. ప్రస్తుతం ఆరోగ్యం కుదుటపడుతున్నదని ఎవరు ఆందోళన చెందవద్దని కోరారు. ఆయనను పరామర్శించిన వారిలో వైయస్సార్ టిపి రాష్ట్ర నాయకులుజిమ్మీ బాబు, పలు సంఘాల నాయకులు మెండ లింగయ్య యాదవ్, సింగం సది తదితరులు ఉన్నారు.

# ప్రశాంతంగా బక్రీద్ పండుగను జరుపుకోవాలి

**పీలేరు**

ఈనెల 29 దేశవ్యాప్తంగా బక్రీద్ పండగ ఉందని ఈ పండుగ ముస్లిం సోదరులకు అతి పవిత్రమైనదని ఇలాంటి సమయంలో ఎలాంటి అవాంఛనీయ కార్యక్రమాలు జరగకుండా చూడాలని అన్నమయ్య జిల్లా రాయచోటి డివిజన్ డిఎస్పి మహబూబ్ బాషా తెలిపారు. స్థానిక సీఐ కార్యాలయంలో హిందూ ముస్లింసోదరుల శాంతి పరిరక్షణ కమిటీ సమావేశం జరిగింది ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ గోవధ నిషేధం చట్టం అమలులో ఉందని ఈ విషయాన్ని ఈ విషయాన్ని గమనించాలని జంతువులను వధించే సమయంలో వీడియో తీసి వైరల్ చేయరాదని అలా చేసే వారిని జైలుకు పంపిస్తామని మహబూబ్బాషా హెచ్చరించారు సర్పంచ్ హబీబ్ భాషా మాట్లాడుతూ ప్రతి పండుగను హిందూ ముస్లింసు కలిసి జరుపు కొనుచున్నామని ప్రత్యేకించి వినాయక చవితి పండుగ వినాయక చవితి పండుగ ఊరేగింపులో ఎక్కువమంది ముస్లింలు పాల్గొంటారని తెలిపారు ఈ సమావేశంలో బిజెపి నాయకులు వి మోహన్ రెడ్డి, కే సుధాకర్ రెడ్డి, విద్యానికేతన్ సుబ్రహ్మణ్యం, ముస్లిం మత పెద్దలు న్యాయవాది షౌకత్ అలీ, రియాజుల, గడి భాష మోదిన్, సమీవుల్లా, ఇబ్రహీం తదితరులు పాల్గొన్నారు పీలేరు సీఏ మోహన్ రెడ్డి మాట్లాడుతూ ఆ దినం మేము మా సిబ్బంది అప్రమత్తంగా ఉంటామని తెలిపారు

# కర్నూలు జిల్లాల్లో మెడికో సూసైడ్

**కర్నూలు :**

కర్నూలు జిల్లాలో మరో మెడికల్ విద్యార్థి బలవన్మరణానికి పాల్పడ్డాడు. విశ్వభారతి మెడికల్ కాలేజీలో లోకేష్ అనే మెడికల్ స్టూడెంట్ ఫ్యాన్‌కి ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఈ విషాద ఘటన ఆదివారం (జూన్ 25) చోటుచేసుకుంది. నెల్లూరు జిల్లా కావలికి చెందిన లోకేష్ విశ్వభారతి మెడికల్ కాలేజీలో ఎంబీబీఎస్ మూడో ఏడాది చదువుతున్నాడు. ఏమైందో తెలియదుగానీ ఆదివారం హాస్టల్‌లోని అతని గదిలో ఉరివేసుకుని విగత జీవిగా కనిపించాడు. ఐతే మృతుడి గదిలో ఎలాంటి సూసైడ్ లెటర్ కనిపించక పోవడంతో ఈ ఆత్మహత్యపై అనుమానాలు తలెత్తుతున్నాయి. సమాచారం అందుకున్న పోలీసులు లోకేష్ ఆత్మహత్య గురించి తండ్రి బ్రహ్మానందరావుకి సమాచారం అందించారు. అనంతరం ఈ ఘటనపై కేసునమోదు చేసుకుని మృతదేహాన్ని కర్నూలు ప్రభుత్వాసుపత్రిలోని మార్చురీకి తరలించారు. ఆత్మహత్యకు గత కారణాలపై పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. చదువులో ఒత్తిడా? లేదా ప్రేమ వ్యవహారమా? ఈ రెండు కాకుండా మరేదైనా కారణం ఉందా? అనే కోణంలో దర్యాప్తు చేపట్టారు. ఎదిగిన కొడుకు అర్ధాంతరంగా తనువు చాలించడంతో మృతుడి తల్లిదండ్రులు గుండెలవిసేలా విలపించారు. కొడుకు డాక్టరై తమ కష్టాలు తీర్చుతాడని కలలుగన్నామని, ఇలా మాకు కడుపుకోత మిగులుస్తాడని ఊహించలేదని వారు విలపించిన తీరు కండతడి పెట్టించాయి. కాగా గత కొంతకాలంగా తెలుగు రాష్ట్రాల్లో మెడికో స్టూడెంట్ల వరుస ఆత్మహత్యలు

# ప్రేమ పేరుతో వల...

**బెంగళూరు:**

ఈరోజుల్లో ఎవరిని నమ్మడానికి వీలు లేదు.. ఆ మాటకొస్తే మన నీడను కూడా నమ్మడానికి వీలు లేదు.. ప్రేమ పేరుతో చాలా మంది మోసపోతున్నారు.. కిలాడీలు ప్రేమ పేరుతో వల వేసి సమయం దొరికితే అసలు రంగు బయటపెడుతూ దారుణంగా మోసం చేస్తున్న ఘటనలు ఈ మధ్య ఎక్కువగా జరుగుతున్నాయి..తాజాగా మరో ఘటన వెలుగు చూసింది.. ఓ మహిళ ప్రేమ పేరుతో దగ్గరయ్యింది.. పార్టీ పేరుతో పిలిచింది.. నమ్మి వెళ్తే నట్టేట ముంచింది. ఉన్నదంతా లాగేసుకుంది. పైగా చిత్రహింసలు పెట్టింది. ప్రియురాలు ఇచ్చిన ట్విస్ట్‌కు ఇప్పుడు షాక్ అవుతున్నాడు ఓ యువకుడు.. కర్నాటకలోని బెంగళూరులో వెలుగు చూసింది..బెంగళూరులో ఓ ప్రైవేట్ కంపెనీలో పని చేస్తున్న 32 ఏళ్ల సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ విజయ్, భావనా రెడ్డి ఇద్దరూ ప్రేమించుకున్నారు.అయితే, చిక్‌బల్లాపూర్ జిల్లా నందిహిల్స్ సమీపంలోని ఓ రిసార్ట్‌కు వెళ్దామంటూ విజయ్‌ను భావన తీసుకెళ్లింది. అయితే, ప్రియురాలే కదా పిలిచింది అని నమ్మి వెళ్లిన విజయ్‌కి అక్కడ మైండ్ బ్లాంక్ ట్విస్ట్ ఎదురైంది. భావన మరో ఐదుగురు వ్యక్తులతో కలిసి విజయ్‌ను రిసార్ట్‌లోనే కిడ్నాప్ చేసింది. మూడు రోజుల పాటు గదిలో బందించి డబ్బులు వసూలు చేసింది..అంతటితో ఆగకుండా అతన్ని నానా హింసలు పెట్టింది.. అతడికి అందం వల వేసి చుక్కలు చూపించింది.. ఇక అడ్డంగా బుక్కయ్యాడు..ఇక చేసేదేమి లేకపోవడంతో ఉన్నది మొత్తం ఇచ్చుకున్నాడు.. అతని నుంచి దాదాపు రూ. 21 లక్షలు వివిధ ఖాతాల్లోకి బదిలీ చేయించింది. విజయ్ కారు, రెండు ల్యాప్‌టాప్‌లు, మొబైల్ ఫోన్లు, బంగారు గొలుసును కూడా దోచుకున్నారు. ఆ తరువాత ఏదోలా వారి చెరనుంచి తప్పించుకుని పోలీసులను ఆశ్రాయించారు.. ఇక రంగంలోకి దిగిన పోలుసులు కిలాడిని అదుపులోకి తీసుకున్నారు? జరిగిన విషయాన్ని పోలీసులకు చెప్పాడు.. అతని వివరాల మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు ఆమె నుంచి డబ్బులను వసూల్ చేశారు..కొన్ని సెక్షన్ ల కింద కేసు నమోదు చేసి అరెస్ట్ చేశారు..

# విధుల్లో మంత్రి పువ్వాడ అజయ్ కుమార్

**హైదరాబాద్**

రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ సోమవారం సెక్రటేరియట్ లో తన విధుల్లో పాల్గొన్నారు. సోమవారం సీఎం కేసీఅర్ వెంట మహారాష్ట్రకు వెళ్లాల్సి ఉన్నప్పటికీ అయన సూచనల మేరకు నేడు సెకరటేరియట్ లో సాధారణ విధుల్లో మంత్రి పువ్వాడ పాల్గొన్నారు. ఈ మేరకు పలుఫైల్స్ పై సంతకాలు చేశారు. రవాణా శాఖలో కొనసాగుతున్న సేవలు,



నూతనంగా చేపట్టిన ఆన్లైన్ విధానం తదితర అంశాలపై తన పర్సనల్ సెక్రటరీ కిరణ్ కుమార్ ను వివరాలు అడిగి తెలుసుకున్నారు.

# బొడ్డేపల్లి రాజగోపాల్ కు ఘన నివాళులు

**పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే గుండు లక్ష్మీదేవి**

**శ్రీకాకుళం**

మాజీ ఎంపి బొడ్డెపల్లి రాజగోపాల్ కు మాజీ ఎమ్మెల్యే గుండు లక్ష్మీదేవి నివాళులర్పించారు. లక్ష్మీదేవి మాట్లాడుతూ మహోన్నత వ్యక్తిత్వం రాజగోపాల్ సొంతం అని శత జయంతి ఉత్సవాలను పురస్కరించుకుని ఆయన్ను స్మరించుకున్నారు. జిల్లా ప్రగతిలో ఆయన స్థానం కీలకం అని. అలానే వంశధార ప్రాజెక్టుకు సంబంధించి ఆయన చూపిన చొరవ ఎంతో గొప్పది అని అదేవిదంగా ఆమదాలవలస సుగర్ ఫ్యాక్టరీ ఏర్పాటులో కూడా ఆయన పాత్ర చిరస్మరణీయం అని అన్నారు.
ఇవే కాకుండా జిల్లాకు సంబంధించి వెనుక బడిన వర్గాల అభ్యున్నతికి ఆయన ఎంతగానో కృషి చేశారని తెలిపారు. ఆరు సార్లు శ్రీకాకుళం పార్లమెంట్ కు



ఎన్నికై చరిత్రను సృష్టించిన గొప్ప వ్యక్తి రాజగోపాల్ అని, ఆయన సేవలను కొనియాడుతూ నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో నగర్ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మాదారపు వెంకటేష్,రాష్ట్ర రైతు సంఘ ప్రధాన కార్యదర్శి చింతు సుధాకర్,రాష్ట్ర వాణిజ్య విభాగం ప్రధాన కార్యదర్శి కోరాడ హరిగోపాల్, జిల్లా టిడిపి సోషల్ మీడియా కోఆర్డినేటర్ జామి బీమా శంకర్,మాజీ కౌన్సిలర్ గంగు నాగేశ్వరరావు,రాష్ట్ర దేవాంగుల సాధికార కమిటీ సభ్యులు గుత్తు చిన్నారావు,రాష్ట్ర విశ్వబ్రాహ్మణ సాధికార కమిటీ సభ్యులు పట్నాల పార్వతశం,రాష్ట్ర జంగం సంఘ సాధికార కమిటీ సభ్యులు విభూది సూరిబాబు,జిల్లా ఐటీడీపి కోఆర్డినేటర్ ప్రధాన విజయం,నగర్ తెలుగు యువత అధ్యక్షులు వాళ్ళు కిరణ్,గార మండల అధ్యక్షులు లోపింటి రాధాకృష్ణ రెడ్డి, తెలుగుయువత ప్రధాన కార్యదర్శి తాలూరి నవీన్,ఉపాధ్యక్షులు సిరిపురం హరి,నియోజకవర్గం వాణిజ్య విభాగం అధ్యక్షులు పొట్నూరు తులసీరామ్, యోజకవర్గం తెలుగు యువత ప్రధాన కార్యదర్శి రోణినీకి కళ్యణ, ఉపాధ్యక్షులు ముగి ధనరాజు,కార్యదర్శి జలగడుగుల జగన్,రూరల్ మండల తెలుగుయువత ఉపాధ్యక్షులు ముద్దాడ ఆసిరినాయుడ,డివిజన్ ఇంచార్జిలు సురకశి వెంకటరావు,కరగన రామ్మోహన్ యాదవ్,కళ్యాణ్ వెంకట్రావు,సతీష్ బాబా,ఇతర పెద్దలు పాల్గొన్నారు.

# హస్తిన బాట పట్టిన కాంగ్రెస్, బీజేపీ నేతలు

**హైదరాబాద్ :**

తెలంగాణ లో ఎన్నికల వేడి తారస్థాయికి చేరుకుంది. రెండు జాతీయ పార్టీల నేతలు ప్రస్తుతం ఢిల్లీలో మకాం వేసింది. కీలక నేతలంతా హస్తినకు చేరుకుని పార్టీ పెద్దలతో మంతనాలు జరుపుతున్నారు. వచ్చే ఎన్నికల్లో చేరికలను ఎలా ప్రోత్సహించాలి.. పోయే వారిని ఎలా ఆపాలి.. పార్టీలోకి వచ్చే వారికి ఎలాంటి హామీలు ఇవ్వాలన్నదానిపై విస్తృతంగా చర్చలు జరుపుతున్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యాలయంలో నేతల సందడి కనిపిస్తోంది. తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు బండి సంజయ్ ను కూడా హైకమాండ్ పిలిపించడంతో ఏం జరుగుతుందోనన్న ఆసక్తి ప్రారంభమయింది. తెలంగాణ కాంగ్రెస్ ముఖ్య నేతలంతా ఢిల్లీ చేరుకున్నారు. పీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకటరెడ్డి సహా నేతలంతా ఏఐసీసీ కార్యాలయంకు వెళ్లారు. పొంగులేటి శ్రీనివాసరెడ్డి, జూపల్లి కృష్ణారావులతో పాటు మరికొంత మంది ఇతర పార్టీల నేతలు కాంగ్రెస్ లో చేరాలని నిర్ణయించుకున్నారు. వీరందరూ రాహుల్ తో భేటీ కానున్నారు. ఈ సమావేశం కోసం.. అగ్రనేతలంతా ఢిల్లీకి చేరుకున్నారు. ముందు ముందు తెలంగాణలో ఎలాంటి రాజకీయ పరిస్థితులు ఉంటాయి.. గెలుపు కోసం ఎలాంటి వ్యూహాలను అమలు చేయాలన్నదానిపై రాహుల్ గాంధీతో సమాలోచనలు జరిపే అవకాశం ఉంది.
మరో వైపు తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు బండి సంజయ్ కూడా హైకమాండ్ ఢిల్లీకి పిలిపించింది. ఈటల రాజేందర్, కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అంశంపై చర్చించే అవకాశం ఉందని చెబుతున్నారు. శనివారం వారిని బీజేపీ హైకమాండ్ ఆహ్వానం మేరకు ఢిల్లీకి వెళ్లి అమిత్ షా, నడ్డా మాట్లాడిన కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, ఈటల రాజేందర్ ఢిల్లీలోనే ఉండిపోయారు. ఆదివారం జేపీ నడ్డా తెలంగాణలోని నాగర్ కర్నూలు పర్యటనకు వచ్చారు. అయితే ఆ నేతలు మాత్రం తెలంగాణకు రాలేదు. మధ్యాహ్నం వరకు రాజగోపాల్ రెడ్డితో ఈటల మంతనాలు సాగించారు. ఆదివారం ఈ ఇద్దరు నేతలు తమ పార్టీ జాతీయాధ్యక్షుడి కార్యక్రమానికి కూడా హాజరుకాకుండా ఢిల్లీలోనే ఉండిపోవడంతో వివిధ రకాల ఊహాగానాలు చెలరేగాయి. పార్టీలో తమకు సరైన ప్రాధాన్యత ఉండడం లేదని, అందరినీ కలుపుకోకుండా ముందుకెళ్తే గెలుపు కష్టమని చెప్పినా హైకమాండ్ పట్టించుకోవడం లేదని పూర్తి స్థాయిలో హామీ కూడా రావడం లేదని వారంటున్నారు. వీరి అంశంపై హైకమాండ్ .. బండిసంజయ్‌తో చర్చించే అవకాశం ఉంది.ఎన్నికలు జగ్గర పడుతూ ఉండటంతో రెండు జాతీయ పార్టీల తెలంగాణ శాఖల్లో హడావుడి పెరుగుతోంది. ఎట్టి పరిస్థితుల్లోనూ ఈ సారి పీఠం దక్కించుకోవాలని పోరాటం చేస్తున్న జాతీయ పార్టీల అగ్రనేతలు కూడా తమ స్థానిక నేతల్ని పరుగులు పెట్టించేందుకు ప్రయత్నిస్తున్నారు. వివిధ రకాల కార్యక్రమాలు అప్పగిస్తున్నారు. అదే సమయంలో ఇతర పార్టీల నుంచి బలమైన నాయకుల్ని ఆకర్షించేందుకు తమ వంతు ప్రయత్నం చేస్తున్నారు. దీంతో వచ్చే కొద్ది రోజుల్లో రెండు పార్టీల్లోనూ కీలక నిర్ణయాలు ఉంటాయన్న ప్రచారం జరుగుతోంది.

# భార్యతో వివాహేతర బంధం -వ్యక్తి గొంతు కోసి రక్తం తాగిన భర్త !

**బెంగళూరు :**

మనుషుల్లో హింసా ప్రవృత్తి ఎవరూ అంచనా వేయలేని విధంగా పెరుగుతోంది. మనిషిని చంపడమే ఘోరం అనుకుంటే.. చంపిన తర్వాత అతని రక్తాన్ని తాగి వీడియో తీయించుకున్నాడో హంతకుడు. ఒళ్లు గగుర్పొడిచే ఈ ఘటన కర్ణాటకలో జరిగింది కర్ణాటకలో చిక్కబల్లాపూర్‌లో ఓ వ్యక్తి మరో వ్యక్తి గొంతు కోసి అతని రక్తం తాగుతున్న వీడియో సోషల్ మీడియాలో ఒక్క సారిగా వైరల్ అయింది. మొదట ప్రాంక్ వీడియో అనుకున్నారు కానీ.. తర్వాత అది నిజమైన వీడియోగా తేల్చారు. తర్వాత వివరాలన్నీ బయటకు వచ్చాయి.చిక్ బళ్లాపూర్ లోని చింతామణి కు చెందిన విజయ్ కూరగాయలు, బట్టల వ్యాపారం చేసేవాడు. ఇందుకోసం మారేష్ అనే వ్యక్తికి చెందిన వాహనాన్ని అద్దెకు తీసుకుని సరుకులు రవాణా చేసేవాడు.ఇద్దరి మధ్య వ్యాపార బంధం పెరిగుతున్న సందర్భంగాలో మారేష్ విజయ్ ఇంటికి రావడం ప్రారంభించాడు. ఈ క్రమంలో మారేష్‌కు విజయ్ భార్యతో పరిచయం పెంచుకున్నాడు. అది కాస్తా వివాహేతర బంధానికి దారి తసింది. తన భార్య, మారేష్ ఒకరితో ఒకరు గంటల తరబడి మాట్లాడుకుంటున్నారని విజయ్ అనుమానించాడు. ఈ విషయమై ఇద్దరి మధ్య గొడవ జరిగింది. ఇద్దరి మధ్య వివాహేతర బంధం ఉందని గట్టిగా నమ్మిన విజయ్.. మారేష్‌ను తన భార్యకు దూరంగా ఉండమని హెచ్చరించాడు. అయినప్పటికీ, వారు ఒకరితో ఒకరు మాట్లాడుకోవడం కొనసాగించారు. దీంతో మనస్తాపానికి గురైన విజయ్ జూన్ 19న సరుకులు రవాణా చేయాలంటూ మారేష్‌ను నిర్జన ప్రాంతానికి పిలిపించాడు. జాన్ అనే బంధువును కూడా తీసుకెళ్లాడు. విజయ్, మారేష్‌ల మధ్య వాగ్వాదం జరగడంతో విజయ్ తన వద్ద ఉంచుకున్న కత్తితో మహేష్‌ను గొంతు కోశాడు మారేష్ గొంతు కోసిన తర్వాత విజయ్ ఊహించని పని చేశాడు. మారేష్ రక్తం తాగాడు. తన మొబైల్‌లో రికార్డ్ చేయమని జాన్‌ని కోరాడు. అప్పటికి చాలా భయపడిన జాన్ మారేష్‌ని అక్కడే వదిలేసి పారిపోయాడు. మారేష్‌పై పై విజయ్ చిన్న కత్తితో దాడి చేయడంతో ప్రాణాపాయం తప్పింది. కాసేపటికి అతన్ని ఆస్పత్రికి తీసుకెళ్లడంతో ప్రాణాపాయం నుంచి బయటపడ్డాడు. మారేష్ పోలీసులకు ఎటువంటి ఫిర్యాదు చేయలేదు. కానీ బంధువైన జాన్ తో తీయించిన వీడియోను .. తానే విజయ్ సోషల్ మీడియాలో సర్క్యులేట్ చేశాడు. దీంతో పోలీసులు మహేశ్‌ను ఆరా తీసి అతడి ఫిర్యాదు మేరకు నిందితుడు విజయ్‌ని అరెస్టు చేశారు.

# మాజీ జెడ్పిటిసి రాచపూడి నాగభూషణం రెండవ వర్ధంతి వేడుకలు

**పాల్గొన్న వైకాపా ఎమ్మెల్సీ గోవింద్ రెడ్డి**

**బద్వేల్ ఎమ్మెల్యే డాక్టర్ సుధా**

**బద్వేలు**



గోపవరం మండల మాజీ జడ్పిటిసి కళాశాల అధిపతి దివంగత రాచపూడి నాగభూషణం ద్వితీయ వర్ధంతి సోమవారం బద్వేల్ లో ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా వారి జ్ఞాపకార్థం వారి కుమారులు రాచపూడి వెంకట సాయికృష్ణ, డాక్టర్ దిలీప్ గుప్తా వారి కుటుంబ సభ్యులు సీమాంక ప్రభుత్వ ఆసుపత్రికి మినరల్ వాటర్ ప్లాంట్, మూడు వాటర్ ఫ్రీజర్లు ఇవ్వడం మరియు పేదలకు పండ్లను పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన ఎమ్మెల్సీ డీ.సి.గోవిందరెడ్డి, ఎమ్మెల్యే డాక్టర్ సుధా, అడా చైర్మన్ సింగ సాని గురు మోహన్, మున్సిపల్ చైర్మన్ వాకమళ్ళ రాజగోపాల్ రెడ్డి తదితర ప్రముఖ నాయకుల చేతుల మీదుగా మినరల్ వాటర్ ప్లాంట్ ను ప్రారంభించారు. ఎమ్మెల్సీ డిసి గోవిందరెడ్డి మాట్లాడుతూ×... మొదటి నుండి రాచపూడి నాగభూషణం సుదీర్ఘ రాజకీయ చరిత్ర కలిగి ప్రజా సంక్షేమ కార్యక్రమాలలో ముందుండేవారన్నారు. రాజకీయాలలో వారి కృషి, సహకారం ఎనలేనిదన్నారు.వారి తండ్రిగారి ద్వితీయ వర్ధంతి సందర్భంగ వారి జ్ఞాపకార్థం వారి కుమారులు రాచపూడి వెంకట సాయి కృష్ణ, డాక్టర్ సాయి దిలీప్ గుప్తా ప్రభుత్వ ఆసుపత్రికి మినరల్ వాటర్ ప్లాంట్ (ఆర్వో ప్లాంట్) ఇవ్వడం ఎంతో అభినందనీయమన్నారు. రాచపూడి సాయి కృష్ణ మున్సిపాలిటీ అభివృద్ధికి చేస్తున్న సేవలను కొనియాడారు.వారి తండ్రి పేరును చిరస్థాయిగా నిలిచేలా వారి కుమారులు చేస్తున్న సేవా కార్యక్రమాల కృషిని కొనియాడారు.రాచపూడి నాగభూషణం కుమారులు బద్వేలు మున్సిపల్ వైస్ చైర్మన్ రాచపూడి వెంకట సాయి కృష్ణ మాట్లాడుతూ..తమ తండ్రిగారద్వితీయ వర్ధంతి సందర్భంగా సీమాంక ప్రభుత్వ ఆసుపత్రికి దాదాపు 2.5 లక్షల విలువ చేసే మినరల్ వాటర్ ప్లాంట్, మూడు వాటర్ ఫ్రీజర్లు ఇవ్వడం జరిగిందన్నారు. అంతేగాక ప్రతి గురువారం పట్టణంలో దాదాపు 300 మందికి అన్నదానం చేయడం జరుగుతుందన్నారు. భవిష్యత్తులో తమ తండ్రి పేరట మరిన్ని సంక్షేమ కార్యక్రమాలు చేపడతామన్నారు.కార్యక్రమ అనంతరం ఆస్పత్రిలోని పేదలకు రోగులకు పండ్లను పంపిణీ చేయడం జరిగింది.
కార్యక్రమంలో సీమాంక ప్రభుత్వ ఆసుపత్రి సూపరిండెండెంట్ డాక్టర్ రాంప్రసాద్, ఆసుపత్రి వైద్య సిబ్బంది, డైరెక్టర్లు, చైర్మన్లు, మున్సిపల్ కౌన్సిలర్లు....నీటి సంఘం శివయ్య, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సుబ్బారెడ్డి, నోబుల్ శంకర్ రెడ్డి, డిస్ ప్రతాప్, గానుగపెంట రమేష్ బాబు, గోపవరం మల్లికార్జున రెడ్డి, గోపవరం సర్పంచ్ వెంకటసుబ్బయ్య, అనిల్,బిజ్జం రమణ, ఆర్యవైశ్య ప్రముఖులు, నాయకులు కె వి సుబ్బారావు, కొండపల్లి సుబ్బారావు, మునగా చలమయ్య, మనగా పద్మనాభం తదితరులు పాల్గొన్నారు.

ప్రజా తపన
prajathapana.com
మంగళవారం 27 జూన్ 2023

# మాదక ద్రవ్యాల వ్యతిరేకంగా భారీ ర్యాలీ

**వనపర్తి**


అంతర్జాతీయ మాదక ద్రవ్యాల దుర్వినియోగం, అంతర్జాతీయ దినోత్సవం అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకొని వనపర్తి పోలీస్ శాఖ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించారు. వనపర్తి జిల్లా కేంద్రంలోని పాలిటెక్నిక్ కళాశాల మైదానంలో వనపర్తి పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన అంతర్జాతీయ మాదక ద్రవ్యాల దుర్వినియోగం, అంతర్జాతీయ దినోత్సవం కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొని వనపర్తి మున్సిపల్ చైర్మన్ గట్టు యాదవ్ తో కలిసి అడిషనల్ ఎస్పి షాకీర్ హుస్సేన్ మాదకద్రవ్యాల దుర్వినియోగానికి వ్యతిరేకంగా జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు, అడిషనల్ ఎస్పీ షాకీర్ హుస్సేన్ మాట్లాడుతూ మాదకద్రవ్య వ్యతిరేక దినోత్సవం మారకద్రవ్యాల దుర్వినియోగం, హానికరం" అనే అంశంపై పోస్టర్ విడుదల చేశామని. వివిధ మరకద్రవ్యాలు, ఔషధాలను ఉపయోగించడం వల్ల కలిగే ప్రభావాలు, లక్షణాల వల్ల విరితమైన రోగాలు వస్తాయని జిల్లాలో మాదక ద్రవ్యాల నిర్మూలనకు మాదకద్రవ్యాలపై అవగాహన కల్పించడంతో పాటు జిల్లావ్యాప్తంగా డ్రగ్స్ డి-అడిక్షన్ సెంటర్ ఉన్నాయని ఇలాంటి అలవాట్ల నుంచి బయటపడేందుకు తీసుకోవాల్సిన చర్యల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో వనపర్తి సీఐ, ఎస్సైలు ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# కృష్ణానదిలో వ్యక్తి గల్లంతైన వ్యక్తి మృతదేహం లభ్యం

## విజయవాడ పంజాకు చెందిన అముదాల ప్రకాష్ గా గుర్తింపు

**అవనిగడ్డ**

పులిగడ్డ కృష్ణానదిలో గల్లంతైన ప్రకాశ్ మృతదేహం సోమవారం లభ్యమైంది. వివరాలు.. ..అవనిగడ్డ మండల పరిధిలోని పులిగడ్డ వద్ద కృష్ణానదిలో విజయవాడ పంజాకు చెందిన ఆముదాల ప్రకాష్ (32) గల్లంతైన ఘటన ఆదివారం రాత్రి జరిగింది. ఎస్ఐ రమేష్ అందించిన వివరాలు ప్రకారం విజయవాడకు చెందిన ప్రకాష్, అతని మిత్రుడు మధుసూధన్ వెల్లింగ్ పనులు చేస్తుంటారు. మోపిదేవి వార్పు వద్ద కొత్తగా ఏర్పాటు చేసిన టోల్ ప్లాజా వద్ద వెల్డింగ్ పని కుదుర్చుకునేందుకు వచ్చారు. వారితో మాట్లాడిన అనంతరం ఇంటికి తిరిగి వెళుతుండగా వార్పు డొంకరోడ్డు వద్దకు రాగానే బైక్ పై నున్న ప్రకాష్ అదుపు తప్పి



పడిపోవడంతో బట్టలకు బురద అయింది. దుస్తులను శుభ్రం చేసుకునేందుకు దగ్గరలోని పులిగడ్డ కొత్తబ్రిడ్జి సమీపంలో గతంలో కృష్ణానదిలో ఓఎన్టీసీ వేసిన రహదారిపై తూముల వద్ద ప్రకాష్ నదిలోకి దిగి బట్టలు ఉతుక్కున్నాడు అనంతరం స్నానం చేసేందుకు మరోసారి ప్రకాష్ నదిలోకి దిగగా ఆ ప్రాంతంలో ఊబి ఉండటంతో పైకి రాలేక నీట మునిగి పోయాడు.

# అంతర్జాతీయ మత్తు పదార్థాల నివారణ దినోత్సవం

**డోన్**

డోన్ పట్టణ శివారులోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల లో సోమవారం ఉదయం డి.ఎస్.పి శ్రీనివాస్ రెడ్డి, సి.ఐ శేషయ్యల ఆధ్వర్యంలో అంతర్జాతీయ మత్తు పదార్థాల వ్యతిరేక దినోత్సవాన్ని కళాశాల అధ్యాపకులు, విద్యార్థుల నడుమ నిర్వహించడం జరిగింది, ఈ సందర్భంగా డిఎస్పి శ్రీనివాస్ రెడ్డి, సిఐ శేషాలు మాట్లాడుతూ ప్రతి ఒక్కరికి మంచి భవిష్యత్తు ఉంటుంది వాటిని మత్తు పదార్థాలు అలవాటు చేసుకుని వాటికి బానిసగా మారి చేతులారా వారి జీవితాలను నాశనం చేసుకోవడం జరుగుతుందని మరియు మత్తు పదార్థాలు వాడడం లేదా అమ్మడం చాలా పెద్ద నేరమని యువత వీటి గురించి పూర్తి అవగాహనతో మెలగాలని మరియు తోటి వారికి వీటిపై అవగాహన కలిగించాలని అలాగే




ఎవరైనా మత్తు పదార్థాలు వాడుతున్న వాటిని అమ్ముతున్న వారి గురించి పోలీసులకు తెలియజేయాలని అన్నారు,తదనంతరం ప్రభుత్వ డిగ్రీ కళాశాల నుంచి కొద్ది దూరం నడుచుకుంటూ మత్తు వద్దు జీవితం వద్దు, మత్తు వద్దు చదువు వద్దు అన్న నినాదాలతో వెళ్లడం జరిగింది,ఈ కార్యక్రమంలో పోలీసులు మరియు మహిళా పోలీసులు పాల్గొన్నారు.

# పాడి కౌశిక్ రెడ్డిని కఠినంగా శిక్షించాలి

**లక్షెట్టిపేట**


ముదిరాజ్ కులస్తుల పై అనుచిత వాక్యాలు చేసిన ఎమ్మెల్సీ పాడి కౌశిత్ రెడ్డి బహిరంగ క్షమాపణ చెప్పాలని లక్షెట్టిపేట ముదిరాజ్ సంఘం ఉపాధ్యక్షులు చీకటి తిరుపతి డిమాండ్ చేస్తున్నమని అన్నారు. ఆదివారం స్థానిక గోదావరి రోడ్డు పెద్దమ్మ తల్లి గుడి వద్ద మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముదిరాజుల పై జోలికి వస్తే తగిన మూల్యం చెల్లించాల్సి ఉంటుందన్నారు. ఈ వ్యాఖ్యలను ముదిరాజ్ సంఘం తరఫున ఖండిస్తున్నామని డిమాండ్ చేస్తూన్నమని తెలిపారు

ఈ కార్యక్రమంలో పిట్టల రాకేష్ ,కంకణాల సచిన్, అర్జున్,శిరవేణి శంకర్, సాయి, గడ్డం కొమరయ్య, లచ్చన్న, మహిళలు, కంకణాల పోచమ్మ, కంకణాల కళావతి, చొప్పరి లక్ష్మి,దండ వేణి విజయ, చొప్పరి సత్తమ్మ, బుజ్జి, తదితరులు పాల్గొన్నారు

# బాధితులకు సత్వర న్యాయం గ్రీవెన్స్ డే లక్ష్యం

**జిల్లా ఎస్పీ ఎగ్గడి భాస్కర్**

**జగిత్యాల**



అనేక రకాల సమస్యలతో పోలీసులను ఆశ్రయించే బాధితులకు సత్వర న్యాయం చేసే విధంగా చర్యలు తీసుకోవడమే గ్రీవెన్స్ డే ముఖ్య లక్ష్యమని జిల్లా ఎస్పీ ఎగ్గడి భాస్కర్ అన్నారు.ప్రతి సోమవారం ప్రజల సౌకర్యార్థం నిర్వహించే గ్రీవెన్స్ డే లో భాగంగా సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన దాదాపు 21 మంది అర్జీదారులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను తెలుసుకొని సంబంధిత అధికారులతో ఫోన్ లో మాట్లాడి బాధితులకు సత్వర న్యాయం జరిగేలా చూడాలని అధికారులను ఆదేశించారు. గ్రీవెన్స్ డే లో వచ్చే ఫిర్యాదులను సాధ్యమైనంత త్వరగా పరిష్కరించడంతో పాటు పెండింగులో లేకుండా ఎప్పటికప్పుడు చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. భూ సమస్యల విషయంలో అన్ని కోణాలలో సమగ్రంగా విచారణ చేసి, క్షేత్ర స్థాయిలో పర్యటించి వాస్తవ పరిస్థితులను తెలుసుకొని అందుకు అనుగుణంగా బాధితులకు న్యాయం చేయాలని అధికారులను ఆదేశించారు.

# పిఆర్సి కమిటీ నియమించి తక్షణమే ఐఆర్ ప్రకటించాలి

**కరీంనగర్**

ఈనెల 31 తో గత పిఆర్సి గడువు ముగుస్తుండడంతో జులై 1 న నూతన పిఆర్సి కమిటీని నియమించి ఉద్యోగులకు తక్షణమే ఐఆర్ ప్రకటించాలని యుటిఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చావ రవి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం యూటీఎఫ్ కరీంనగర్ జిల్లా అధ్యక్షులు ముల్కల కుమార్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన జిల్లా కమిటీ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ఉపాధ్యాయుల బదిలీలపై కోర్టులో స్టే ఉన్నందున ప్రభుత్వం తరఫున బలమైన వాదనలు వినిపించి స్టేను తొలగించి, ఉపాధ్యాయులకు బదిలీలు చేపట్టాలన్నారు. లేదంటే ఎలాంటి ఆటంకాలు లేని పదోన్నతులైన చేపట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కేజీబీవీ ఉపాధ్యాయులకు కనీస వేతనాన్ని అమలు చేయాలని, కేజీబీవీలో ఖాళీలు ఉన్నందున ఉపాధ్యాయులకు రెండో దఫా బదిలీలు అవకాశం కల్పించి పారదర్శకంగా నిర్వహించాలన్నారు. యుఆర్ఎస్ లకు పక్కా భవనాలు ఏర్పాటు చేసి 10వ తరగతి వరకు అప్గ్రేడ్ చేయాలన్నారు.

మోడల్ స్కూలు ఉపాధ్యాయులకు గత పది సంవత్సరాలుగా బదిలీలు చేపట్టలేద న్నారు. విద్యారంగంలో ఖాళీగా ఉన్న 27 వేల పోస్టులను వెంటనే భర్తీ చేసి విద్యార్థులకు న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇట్టి కార్యక్రమంలో యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి వి.శాంతి కుమారి, గోల్కొండ శ్రీధర్, జిల్లా ప్రధాన కార్యదర్శి జావేద్, ఉపాధ్యక్షులు భబిత, కోశాధికారి రాజమౌళి, కార్యదర్శులు రజిత, ఫహద్ ఆలీ, శ్రీలత రజిత, జిల్లా మరియు మండల కమిటీ బాధ్యులు,సభ్యులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు

# గడపగడపకు బిజెపి సంక్షేమ పథకాలు

**కమలాపూర్**

మహాజన సంపర్క అభియాన్ కార్యక్రమంలో భారత ప్రధాని నరేంద్ర మోడీ 9 సంవత్సరాల సుపరిపాలన సందర్భంగా తీసుకొచ్చిన సంక్షేమ పథకాలను కమలాపూర్ మండలం లోని శంభునిపల్లి గ్రామంలో ప్రతి ఇంటికి( గడపగడపకు) ఈ కార్యక్రమాన్ని తీసుకువెల్లి వారికి నరేంద్ర మోడీ తీసుకొచ్చిన పథకాలను వివరించడం జరిగింది. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన సంక్షేమ పథకాలు తమ పథకాలుగా చెప్పుకుంటున్న తెలంగాణ ప్రభుత్వం ప్రజలు నమ్మరాదని కమలాపూర్ మండల బిజెపి అధ్యక్షులు కట్కూరి అశోక్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో కిషన్ మోర్చా మండల అధ్యక్షులు పెండ్యాల ప్రభాకర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి మరియు పోలింగ్ బూత్ అధ్యక్షులు పెండ్యాల తిరుపతిరెడ్డి, కనుకుంట్ల బ్రహ్మచారి, సీనియర్ నాయకులు గొంది, ఆదిరెడ్డి పిడిశెట్టి శ్రీనివాస్, వంగ కిరణ్, పెండ్యాల నవీన్ రెడ్డి, గువ్వాడ సంతాజి, గువ్వాడి హరికృష్ణ, తంగేళ్లపల్లి కృష్ణ మరియు పోలింగ్ బూత్ సభ్యులు, పన్నా ప్రముఖులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# 3500 కోట్ల పెట్టుబబడులతో లులా గ్రూప్

**హైదరాబాద్ :**

తెలంగాణలో పెట్టుబడులు పెట్టేందుకు యూఏఈకి చెందిన లులూ సంస్థ ముందుకొచ్చింది. రాష్ట్రంలో రూ.3,500 కోట్ల పెట్టుబడులు పెట్టబోతున్నట్లు లులూ గ్రూప్ చైర్మన్ యూసఫ్ అలీ వెల్లడించారు. ఫుడ్ ప్రాసెసింగ్, ఎగుమతి కేంద్రాన్ని ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఈ మేరకు మంత్రి కేటీఆర్ సమక్షంలో లులూ గ్రూప్ తమ పెట్టుబడుల కార్యాచరణను ప్రకటించారు. ఇప్పటికే రూ.300 కోట్ల పెట్టుబడితో హైదరాబాద్ లో షాపింగ్ మాల్ ఏర్పాటు చేస్తున్నట్లు వివరించారు. ఆగస్టు లేదా సెప్టెంబర్ లో షాపింగ్ మాల్ ప్రారంభించనున్నట్లు పేర్కొన్నారు. దావోస్ లో జరిగిన ప్రపంచ ఆర్థిక సదస్సులో చేసుకున్న ఒప్పందం మేరకు తెలంగాణలో లలూ గ్రూప్ పనులు జరుగుతున్నాయని ఆయన వివరించారు. ఈ సందర్భంగా మంత్రి కేటీఆర్ మాట్లాడుతూ.. దేశంలో అతిపెద్ద షాపింగ్ మాల్స్ ఏర్పాటు దారుల్లో ఒకటైన లులూ గ్రూప్ సంస్థ హైదరాబాద్‌లో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వచ్చినందుకు సంతోషంగా ఉందన్నారు. ప్రపంచ స్థాయి సంస్థలు తెలంగాణలో పెడుతున్న పెట్టుబడులు.. తెలంగాణ రాష్ట్ర ఆర్థిక అభివృద్ధికి ఎంతగానో దోహదం చేస్తున్నాయని వివరించారు. అలాగే స్థానిక యువతకు పెద్ద ఎత్తున ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభిస్తాయని మంత్రి కేటీఆర్ అన్నారు. లులూ సంస్థ పెట్టుబడులతో తెలంగాణ టూరిజం పెరుగుతుందని భావిస్తున్నామని మంత్రి కేటీఆర్ పేర్కొన్నారు.

# రిక్షావాలాకు సాయం - పోలీసుల డెడికేషన్

**హైదరాబాద్ :**

కాసింత వాన చినుకులు కురిస్తే ఇంట్లో నుంచి బయటకు వెళ్లరు. కొద్దిపాటి వర్షం వస్తే జబులు చేస్తుందని, జ్వరం వస్తుందని భయపడిపోతారు చాలా మంది. కానీ ఒక వైపు వర్షం కురుస్తున్నా.. రోడ్లపై నీళ్లు నిలిచి ఇబ్బంది ఎదురవుతున్నా తన విధిని సక్రమంగా నిర్వర్తిస్తూ ఔరా అనిపించాడో ట్రాఫిక్ పోలీసు అధికారి. రోడ్లపై వాహనదారులు ఇబ్బందులు పడకుండా చూసుకోవడానికి ఆ అధికారి చూపిస్తున్న అంకితభావానికి నెటిజన్లు ఫిదా అవుతున్నారు. ఒక వైపు వాన కురుస్తుంటే మరోవైపు ట్రాఫిక్ సరిచేస్తూ ఉన్నాడు ఆ అధికారి. ఇదంతా కారులో ప్రయాణిస్తున్న ఓ వ్యక్తి వీడియో తీసి ట్విట్టర్ లో పోస్టు చేయగా అది కాస్త వైరల్ గా మారి నెటిజన్లు విపరీతంగా ఆకట్టుకుంటోంది. హైదరాబాద్ పాతబస్తీ ప్రాంతంలోని మొజంజాహీ కూడలి అత్యంత రద్దీ ఉండే ప్రాంతాల్లో ఒకటి. ఇక్కడ సాధారణంగానే ట్రాఫిక్ ఎక్కువగా ఉంటుంది. అందులోనూ ఇరుకు రోడ్లు కావడంతో ట్రాఫిక్ చాలా నెమ్మదిగా కదులుతుంది. ఇక వర్షం పడితే అక్కడ రోడ్డు కనిపించకుండా నీరు నిలిచిపోతుంది. అలాంటి కూడలిలో విధులు నిర్వహిస్తున్నారు ఓ పోలీసు అధికారి. అక్కడ ఏమాత్రం ట్రాఫిక్ జామ్ అవ్వకుండా వర్షాన్ని సైతం లెక్కచేయకుండా నిబద్ధతతో, అంకితభావంతో డ్యూటీ చేస్తున్నారు. అదే దారిలో కారులో వెళ్తున్న ఓ వ్యక్తి ఆ అధికారి విధులను వీడియో తీశాడు. 40 సెకన్ల పాటు ఉన్న ఆ వీడియోను అర్బాజ్ ది గ్రేట్ అనే యూజర్ ట్విట్టర్ లో పోస్టు చేయగా.. అది కాస్త వైరల్ గా మారింది. ఆ ట్రాఫిక్ పోలీసు అధికారి అంకితభావానికి నెటిజన్లు ఫిదా అవుతున్నారు. సెల్యూట్ అంటూ స్పందిస్తున్నారు. ఈ 40 సెకన్ల వీడియోను జూన్ 24 రాత్రి 9.53 గంటలకు పోస్టు చేయగా.. ఇప్పటి వరకు 82.4ఐ వ్యూస్ వచ్చాయి.'అంత వర్షంలో సిన్సియర్ గా డ్యూటీ చేస్తున్న మీలాంటి అధికారికి సెల్యూట్ సర్' అని ఓ యూజర్ కామెంట్ పెట్టారు. 'ఇలాంటి అధికారులు లేకపోతే ట్రాఫిక్ జామ్ అయిపోయి వాహనాలు కదలకుండా పోతాయి' అని మరో యూజర్ కామెంట్ చేశారు. 'ఆ అధికారి అంకితభావానికి సెల్యూట్.. కానీ వర్షంలో డ్యూటీ చేసే అధికారులకు రెయిన్ గేర్ ఇవ్వాల'ని ఓ యూజర్ సూచించారు.

# ప్రజావాణిలో వివిధ సమస్యలపై 45 దరఖాస్తులు

**జగిత్యాల**

ప్రజల సమస్యలను పరిశీలించి నిబంధనల మేరకు చర్యలు చేపట్టాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మంద మకరంద అన్నారు. సోమవారం రోజున సమీకృత కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి పలు సమస్యలపై వచ్చిన అర్జీ దారుల నుండి దరఖాస్తులుఅదనపు కలెక్టర్ స్వీకరిం చారు. ఈ సందర్భంగా భూ సంబంధం,ఉపాధి, ప్రజారోగ్యం పారిశుధ్యం, తదితర అంశాలపై వచ్చిన దరఖాస్తులను ఆయా అధికారులకు అందజేస్తూ, సమస్యను పరిశీలి ంచి సాధ్యాసాధ్యాల మేరకు చర్యలు చేపట్టాలని అన్నారు. ప్రజల సమస్యలు తెలుసుకునేందుకు ప్రజావాణి నిర్వహించడం జరుగుతున్నదని జిల్లా అదనపు కలెక్టర్ తెలిపారు. వివిధ సమస్యలపై 45 దరఖాస్తులు వచ్చాయిని తెలిపారు. ఈ ప్రజావాణి లో కోరుట్ల ఆర్డీవో వినోద్ కుమార్, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఆస్తికోసం వదినపై దాడి

**మదనపల్లె**

ఆస్తి విషయమై వదినను మరిది కొడవలితో దాడి చేసిన సంఘటన నేడు చోటు చేసుకుంది. బాధితురాలి కథనం మేరకు మదనపల్లె మండలం వేంపల్లె గ్రామానికి చెందిన సుబ్రమణ్యం కుమారుడు దినకరకు రాణితో పదేళ్ల క్రితం వివాహం అయ్యింది. వీరికి ఇద్దరు పిల్లలు వుండగా ఇటీవల దినకర్ మృతి చెందాడు. అప్పటి నుంచి కూలి పనులు చేసుకుని మామ, ఇద్దరు పిల్లలను రాణి పోషిస్తోంది. కోడలి కష్టం చూడలేక సుబ్రమణ్యం తన పేరిట వున్న రెండెకరాల పొలాన్ని రాణి పేరుతో రాసిచ్చేందుకు సిద్ధమయ్యాడు. రాణిపై ఆమె మామ సుబ్రమణ్యం తమ్ముడి కుమారుడు శంకర కన్నేసాడు. ప్రతి రోజు ఆమెను వెంటపడుతూ ఇబ్బంది పెట్టేవాడు. ఈ క్రమంలో ఆదివారం సుబ్రమణ్యం తన రెండెకరాల పొలాన్ని కొలతలు వేసేందుకు కోడలు రాణితో పొలానికి వెళ్లగా ఇది తెలుసుకున్న శంకర రాణిని చంపేస్తే ఆస్తి తన సొంతం అవుతుందని ఏకంగా కొడవలితో వచ్చి సుబ్రమణ్యం, రాణిలపై దాడి చేశాడు. రాణి తలపై కొడవలితో నరకగా ఆమె చేయి అడ్డం పెట్టి ప్రాణాలు కాపాడుకుంది. ఇది గమనించిన స్థానికులు బిగ్గరగా అరుస్తూ ఘటనా స్థలానికి చేరుకోగా శంకర అక్కడి నుంచి పారిపోయాడు. తీవ్రంగా గాయపడిన రాణిని మదనపల్లె జిల్లా వైద్యశాలకు తరలించి ప్రాథమిక చికిత్స అందించారు. డీఎస్పీ కేశప్ప, తాలూకా ఎస్ఐ వెంకటేశ్ బాధితురాలిని విచారించారు. కాగా రాణి పరిస్థితి విషమంగా మారడంతో ఆమెను బెంగళూరుకు తరలించారు.

# కాంగ్రెస్ ను గెలిపించుకోవాలి

**మదనపల్లె**

రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని గెలిపించుకొని రాహుల్ గాంధీని ప్రధానిని చేసుకోవాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు రెడ్డి సాహెబ్ విజ్ఞప్తి చేశారు. అన్నమయ్య జిల్లా మదనపల్లె కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆయన విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు సురేంద్ర రెడ్డి,మహబూబ్ పీర్, అల్లాబక్షు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏఐసిసి, ఏపిసిసి పెద్దలు కలిసి పార్టీ బలోపేతానికి అన్ని జిల్లాల్లో సమావేశాలు నిర్వహిస్తున్నారని అన్నారు. మన రాష్ట్రానికి ప్రత్యేక హోదా రావాలన్నా, దేశం అభివృద్ధి చెందాలన్నా రాహుల్ గాంధీ ప్రధాని కావాలని పిలుపునిచ్చారు.

# వాలీబాల్ కోసం ఇరు వర్గాల ఘర్షణ

**తిరుపతి**

తంబళ్లపల్లి మండలం తెట్టు గ్రామంలో వాలీబాల్ వద్ద జరిగిన చిన్నపాటి గొడవ ఇరు వర్గాల మధ్య ఘర్షణకు దారి తీసింది. బాధితుల కథనం మేరకు. తెట్టు గ్రామంలో వాలీబాల్ ఆడుతుండగా మాధవకు, సురేంద్రకు మాటల యుద్ధం జరిగింది. అది కాస్తా ఇరు కుటుంబాల మధ్య ఘర్షణకు దారి తీసింది. మాధవ అతని తండ్రి జయరాం పై సురేంద్ర కుటుంబ సభ్యులు దాడి చేయడంతో తీవ్ర గాయాలయ్యాయి. వీరిని స్థానికులు చికిత్స నిమిత్తం మదనపల్లె జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

# జగన్ సర్కారుపై పోరు ఆగదు

**ఎమ్మిగనూరు**

పెంచిన విద్యుత్ చార్జీలను ఉపసంహరించుకునేంతవరకు జగన్ సర్కారుపై పోరు ఆగదని టిడిపి నేతలు పేర్కొన్నారు. సోమవారం సిపిఐ, సిపిఎం, సిపిఐ (ఎం.ఎల్) న్యూడెమోక్రసీ, తెలుగుదేశం పార్టీ,వివిధ ప్రజా సంఘాల ఆధ్వర్యంలో.. అఖిలపక్ష రాజకీయ పార్టీల నాయకులు స్థానిక విద్యుత్ కార్యాలయము నందు ఆందోళన చేపట్టి పెంచిన విద్యుత్ చార్జీలను వెంటనే తగ్గించాలని కోరుతూ... విద్యుత్ శాఖ ఏడిఈ కు వినతి పత్రం అందజేశారు. మాజీ కేంద్ర మంత్రి తెలుగుదేశం పార్టీ జాతీయ ఉపాధ్యక్షులు కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి ఆదేశాల మేరకు ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నేతలు మాజీ జిల్లా వక్ఫ్ బోర్డు డైరెక్టర్ జి. అల్తాఫ్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప్పర (సగర) ఫెడరేషన్ మాజీ డైరెక్టర్ ఉప్పర ఆంజనేయులు, ఎమ్మిగనూరు మండలం మాజీ ఆత్మ చైర్మన్ కందనాతి శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.


# వైసీపీ నేత హత్య కేసులో నిందితుల అరెస్ట్

**కడప**

ఈ నెల 23న కడపనగరం సంధ్యా సర్కిల్ వద్ద శ్రీనివాసులరెడ్డి పై గుర్తు తెలియని దుండగుల దాడి చేసి, హతమార్చిన ఘటనలో ఆరుగురు నిందితులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. నిందితులు హత్యకు ఉపయోగించిన బైక్ లు, వేటకొడవలి, పిడిబాకు, మొబైల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. ప్రధాన నిందితుడు ప్రతాప్ రెడ్డితో సహా ఏ2 శ్రీనివాసులు, ఏ3 సురేష్ కుమార్ అలియాస్ ఫ్రాన్సిస్, ఏ4 హరిబాబు, ఏ5 వెంకటసుబ్బయ్య, ఏ6 భాగ్యారాణిలు అరెస్టు అయ్యారు.

జిల్లా ఎస్పీ అన్బురాజన్ మాట్లాడుతూ భూ వివాదాల కారణంగానే శ్రీనివాసులరెడ్డి హత్య జరిగింది. శ్రీనివాసులరెడ్డి, ప్రతాపరెడ్డికి మధ్య మూడు నెలల కిందట ల్యాండ్ సెటిల్మెంట్ విషయంలో విభేదాలు వచ్చాయి. ప్రతాపరెడ్డికి 80 లక్షలు, శ్రీనివాసులుకు 60 లక్షలు, హత్యకు గురైన శ్రీనివాసులరెడ్డి ఇవ్వాల్సి ఉంది. సెటిల్మెంట్ డబ్బు ఇవ్వకపోవడంతోనే నిందితులు శ్రీనివాసులరెడ్డి పై కక్ష పెంచుకున్నారు. నిందితుల్లో ఒక మహిళ కూడా ఉంది. ఈ హత్య కేసులో నిందితులకు సహకరించిన భాగ్యరాణి అనే మహిళను కూడా అరెస్టు చేశాం. మరికొంతమంది అనుమానితులకు నోటీసులు అందజేశాం. కేసు దర్యాప్తు ఇంకా కొనసాగుతోంది. ఈ కేసులో ఎంతటి వారున్నా.. వదిలిపెట్టే ప్రసక్తే లేదని అన్నారు.

# పవన్ కళ్యాణ్ 'ఓజీ' 50 శాతం షూటింగ్ పూర్తి



ఆస్కార్ విజేత అయిన 'ఆర్ఆర్ఆర్' చిత్రాన్ని నిర్మించిన డీవీవీ ఎంటర్టైన్మెంట్ పతాకంపై డీవీవీ దానయ్య నిర్మాణంలో ఒక భారీ యాక్షన్ డ్రామా కోసం యువ ప్రతిభావంతుడు, దర్శకుడు సుజీత్ తో పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ జత కట్టారు. దేశంలోని ప్రముఖ నటీనటులతో ప్రతిష్టాత్మకంగా రూపొందుతోన్న ఈ చిత్రంలో ప్రియాంక మోహన్ కథానాయికగా నటిస్తున్నారు. అర్జున్ దాస్, శ్రియా రెడ్డి, ప్రకాష్ రాజ్ కీలక పాత్రలు పోషిస్తుండగా, ప్రముఖ హిందీ నటుడు ఇమ్రాన్ హాష్మీ ప్రతినాయకుడిగా నటిస్తున్నారు.

హైదరాబాద్‌లో తాజా షెడ్యూల్ పూర్తి కావడంతో, ఈ చిత్రం 50 శాతం చిత్రీకరణ పూర్తి చేసుకుంది. "యాక్షన్, ఎపిక్‌నెస్ మరియు డ్రామా... మూడు అద్భుతమైన షెడ్యూల్‌లు పూర్తయ్యాయి, దుమ్ము రేపాయి. ఓజీ చిత్రీకరణ 50 శాతం పూర్తయింది. రాబోయే షెడ్యూల్స్ మరింత ఆసక్తికరంగా ఉండనున్నాయి" అంటూ ఈ విషయాన్ని డీవీవీ ఎంటర్టైన్మెంట్ ఈరోజు సోషల్ మీడియా ద్వారా తెలిపింది. తాజాగా పూర్తయిన షెడ్యూల్ పట్ల చిత్ర బృందమంతా ఎంతో ఆనందంగా ఉంది. చిత్రీకరణ సమయంలో సుజీత్ అద్భుతమైన ప్రణాళిక మరియు సమన్వయంతో, పాన్-ఇండియన్ తారాగణం నటిస్తున్న సంక్లిష్టమైన సన్నివేశాలను కూడా సులభంగా చిత్రీకరిస్తూ ఉత్తమమైన అవుట్ పుట్ రాబడుతుండటం పట్ల మేకర్స్ సంతోషంగా ఉన్నారు. జూలై, ఆగస్ట్ లో జరగనున్న షెడ్యూల్స్‌తో, మొత్తం షూటింగ్‌ను త్వరగా ముగించాలని భావిస్తున్నారు. ఇప్పటి వరకు వచ్చిన అవుట్‌పుట్ పట్ల టీమ్ చాలా సంతోషంగా ఉంది. ఈ సినిమా థియేటర్‌లలో ప్రేక్షకులకు అద్భుతమైన అనుభూతిని అందిస్తుందని చిత్ర బృందం నమ్మకంగా ఉంది. ఇటీవల ఓజీ యొక్క కొన్ని రష్‌లను చూసిన అర్జున్ దాస్, విజువల్స్ మరియు పవన్ కళ్యాణ్ స్క్రీన్ ప్రెజెన్స్ చూసి తాను ఫిదా అయ్యాయని, ఇది నిజమైన 'అగ్ని తుఫాను' అని పేర్కొన్నారు. అలాగే శ్రియా రెడ్డి మరియు ఇమ్రాన్ హాష్మీ ఇద్దరూ కూడా తాము ఓజీ కథని ఎంతలా ఇష్టపడ్డారో ఇప్పటికే చెప్పారు. పవన్ కళ్యాణ్, ప్రియాంక మోహన్ జోడిని తెరపై చూడాలని సినీప్రియులు ఎంతో ఉత్సాహంగా ఎదురుచూస్తున్నారు.

దర్శకుడు సుజీత్ అద్భుతమైన యాక్షన్ చిత్రాన్ని అందించాలని ఎక్కడా రాజీ పడకుండా తెరకెక్కిస్తున్నారు. అత్యంత భారీ స్థాయిలో రూపొందుతోన్న ఈ చిత్రానికి రవి కె చంద్రన్ ఛాయాగ్రహణం అందిస్తున్నారు. ఏఎస్ ప్రకాష్ ప్రొడక్షన్ డిజైన్ బాధ్యతలు నిర్వహిస్తుండగా, ఎస్ థమన్ సంగీత దర్శకుడిగా వ్యవహరిస్తున్నారు. ఈ చిత్రానికి సంబంధించిన ఇతర ఆసక్తికరమైన వివరాలు త్వరలో వెల్లడించనున్నారు.

తారాగణం: పవన్ కళ్యాణ్, ప్రియాంక మోహన్, ఇమ్రాన్ హాష్మీ, అర్జున్ దాస్, శ్రియా రెడ్డి, ప్రకాష్ రాజ్

# ఆకట్టుకున్న 'రుద్రంగి' ట్రైలర్



జగపతి బాబు, మమతా మోహన్ దాస్, విమల రామన్, ఆశిష్ గాంధీ, గానవి లక్ష్మణ్, కాలకేయ ప్రభాకర్, ఆర్ఎస్ నంద ప్రధాన పాత్రల్లో నటించిన సినిమా 'రుద్రంగి'. ఎమ్మెల్యే డాక్టర్ రసమయి బాలకిషన్ ఈ చిత్రాన్ని ప్రతిష్టాత్మకంగా నిర్మించారు. బాహుబలి, ఆర్ఆర్ఆర్ చిత్రాలకు డైలాగ్స్ రాసిన ఈ సినిమాకు అజయ్ సామ్రాట్ దర్శకత్వం వహిస్తున్నారు. జూలై 7న ఈ సినిమా రిలీజ్ కానుంది. తాజాగా ఈ చిత్ర ట్రైలర్ ను చిత్రబృందం విడుదల చేసింది.

ఈ ట్రైలర్ ఎలా ఉందో చూస్తే..రుద్రంగి అనే ఊరిలో భీమ్ రావ్ దొర అణిచివేతకు ప్రజా తిరుగుబాటు ఎలా సమాధానం చెప్పింది అనేది ట్రైలర్ లో కనిపించింది. దొరల పెత్తనంలో ఒకప్పటి తెలంగాణ సామాజిక పరిస్థితులను చూపించారు. నాటి తెలంగాణలో దొరల ఆగడాలు ఎలా ఉన్నాయి, వాటిని ఎదిరించిన ప్రజలు ప్రాణాలకు తెగించి ఎలాంటి సాసహోపేత పోరాటం చేశారు అనేది సినిమాలో ప్రధానాంశంగా ఉండబోతున్నట్లు ట్రైలర్ ద్వాలా తెలుస్తోంది. భీమ్ రావ్ దొరగా జగపతిబాబు, జ్వాలాభాయ్ గా మమతా మోహన్ దాస్, మల్లేష్ గా ఆశిష్ గాంధీ పాత్రలు ఆకట్టుకునేలా ఉన్నాయి. ట్రైలర్ ఆద్యంతం ఆసక్తికరంగా సాగింది. బాహుబలి టోన్ రుద్రంగిలో కనిపించింది. సినిమా మేకింగ్ లో భారీతనం, దర్శకత్వ ప్రతిభ కనిపించాయి. పీరియాడిక్ యాక్షన్ డ్రామాగా రుద్రంగి ట్రైలర్ ప్రేక్షకుల దృష్టిని ఆకర్షించింది. ఈ సినిమా ఘన విజయాన్ని అందుకుంటుందనే సూచనలు ట్రైలర్ ద్వారా తెలుస్తున్నాయి.

ఇక తెలంగాణ చారిత్రక నేపథ్య కథతో ఇలాంటి భారీ పీరియాడిక్ యాక్షన్ చిత్రాన్ని నిర్మించడం ఒక సాహసమే అని చెప్పాలి. అలాంటి ప్రయత్నాన్ని చేశారు నిర్మాత డాక్టర్ రసమయి బాలకిషన్. సాంస్కృతిక సారథిగా తెలంగాణ ఉద్యమ పాటకు గొంతుగా మారారు రసమయి. ఈ చిత్రంలో ఆయన పాడిన పాట సినిమాకే ఆకర్షణ అవుతుందని చిత్రబృందం చెబుతున్నారు.జగపతి బాబు, ఆశిష్ గాంధీ, గానవి లక్ష్మణ్, విమలా రామన్, మమతా మోహన్ దాస్, కాలకేయ ప్రభాకర్, ఆర్ఎస్ నంద తదితరులు ఇతర పాత్రల్లో నటిస్తున్న ఈ చిత్రానికి సినిమాటోగ్రఫీ - సంతోష్ శనమోని, ఎడిటింగ్ - బొంతల నాగేశ్వర్ రెడ్డి, సంగీతం - నాఫల్ రాజా ఏఐఎస్ప్, పీఆర్ వో: జి.ఎస్. కె మీడియా

# ఫన్నీగా ఫన్నీగా 'భాగ్ సాలే' ట్రైలర్!




ఆస్కార్ విన్నింగ్ మ్యూజిక్ డైరెక్టర్ ఎం.ఎం. కీరవాణి రెండో కుమారుడు శ్రీ సింహ కోడూరి హీరోగా నటిస్తున్న సినిమా 'భాగ్ సాలే'. ప్రణీత్ సాయి దర్శకత్వంలో వేదాన్ష్ క్రియేటివ్ వర్క్స్, బిగ్ బెన్, సినీ వ్యాలీ మూవీస్ సినిమా పతాకాలపై అర్జున్ దాస్యన్, యష్ రంగినేని, కల్యాణ్ సింగనమల ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఈ సినిమా షూటింగ్ ఇప్పటికే పూర్తయ్యింది. ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ పనులు జరుపుకుంటోంది. త్వరలో విడుదలకు రెడీ అవుతున్న ఈ చిత్రానికి సంబంధించిన ట్రైలర్ ను తాజాగా చిత్రబృందం రిలీజ్ చేసింది. ఈ ట్రైలర్ ఫుల్ ఫన్, యాక్షన్ సన్నివేశాలతో అలరిస్తోంది. 'భాగ్ సాలే' ట్రైలర్ ఫ్యామిలీ ట్రీతో షురూ అయ్యింది. జమిందారీ ఫ్యామిలీ గురించి ఆ చెట్టు ద్వారా వివరించే ప్రయత్నం చేస్తాడు వైవా హర్ష. అటు హీరో శ్రీ సింహ చెఫ్ గా పని చేస్తుంటాడు. అతడిని హీరోయిన్ తన తండ్రికి రాయల్ ఫ్యామిలీకి చెందిన యువకుడిగా పరిచయం చేస్తుంది. పైసల కోసం కాయ కష్టం చేసే అతడిని బిజినెస్ మ్యాన్ అని చెప్తుంది. "నీ మార్కెట్ క్యాప్ ఎంత?" అని హీరోయిన్ తండ్రి అడగడంతో "క్యాప్ ఎందుకు అంకుల్? జుట్టు బాగానే ఉందిగా" అని చెప్పే మాట ఫుల్ ఫన్నీగా అనిపిస్తుంది. ఫుడ్ అనేది ఎప్పుడూ రన్నింగ్ లో ఉండే బిజినెస్ అంటూ తల్లిండ్రులకు చెప్తాడు హీరో. అందుకే తాను చెఫ్ గా మారినట్లు వివరిస్తాడు. "నేనంటే నీకు ఎంత ఇష్టం?" అని హీరోయిన్ అడిగిన ప్రశ్నకు, "తెలంగాణ అంటే కేసీఆర్ కు ఎంత ఇష్టమో? నువ్వు అంటే నాకు అంతే ఇష్టం అని చెప్తాడు".ఇక ఈ సినిమా మొత్తం కథ ఉంగరం వెనుకే తిరుగబోతున్నట్లు ట్రైలర్ చూస్తే అర్థం అవుతుంది. ఇందులో ఒక ఉంగరం మెయిన్‌గా కనిపిస్తూ ఉంటుంది. ఇంతకీ ఆ ఉంగరం కథేంటో తెలియాలంటే త్వరలో విడుదల కానున్న సినిమా చూడాలి. ఇప్పటికే ఈ సినిమాకు సంబంధించి దర్శకుడు ప్రణీత్ కీలక విషయాలు వెల్లడించాడు. ఇదొక క్రైమ్ కామెడీ కథ ఆధారంగా రూపొందుతున్న సినిమా అని చెప్పారు. ఈతరం ప్రేక్షకులను అలరించే కథతో థ్రిల్లింగ్ క్రైమ్ కామెడీగా 'భాగ్ సాలే' సినిమా రూపొందిందని నిర్మాత అర్జున్ దాస్యన్ వివరించారు. ఏం చేసైనా అనుకున్నది సాధించాలనుకునే ఒక యువకుడి పాత్రలో హీరో శ్రీ సింహా కోడూరి కనిపిస్తారన్నారు. సినిమా ఆద్యంతం థ్రిల్ కలిగిస్తుందన్నారు. ఈ సినిమాలో నేహా సోలంకి ఫిమేల్ లీడ్ గా కనిపించబోతోంది. రాజీవ్ కనకాల, సుదర్శన్, హర్ష చెముడు, జాన్ విజయ్ కీలకపాత్రలు పోషించారు. వేదాన్ష్ క్రియేటివ్ వర్క్స్ ఈ సినిమాను నిర్మించింది. కాల భైరవ మ్యూజిక్ అందించిన ఈ సినిమా జులై 7న విడుదల కాబోతోంది.

# డిఫరెంట్ థ్రిల్లర్ "సర్కిల్" సినిమా ట్రైలర్ విడుదల



నేషనల్ అవార్డ్ విన్నింగ్ డైరెక్టర్ నీలకంఠ రూపొందించిన కొత్త సినిమా "సర్కిల్". సాయి రోనక్, బాబా భాస్కర్, అర్షిణ్ మెహతా,రిచా పనై , నైనా కీలక పాత్రల్లో నటించారు. ఆరా ప్రొడక్షన్స్ బ్యానర్ పై ఎమ్.వి శరత్ చంద్ర, టి సుమలత అన్నిత్ రెడ్డి, వేణుబాబు అడ్డగడ నిర్మించారు. సరికొత్త థ్రిల్లర్ గా తెరకెక్కిన ఈ సినిమా జూలై 7న విడుదల కానుంది. తాజాగా హైదరాబాద్ లో చిత్ర ట్రైలర్ ను విడుదల చేశారు. ఈ సందర్భంగా

దర్శకుడు నీలకంఠ మాట్లాడుతూ - నా సినిమాల్లో నాయిక పాత్రలకు మంచి ప్రాధాన్యత ఇస్తాను. షో లో మంజుల, మిస్సమ్మలో లయ, భూమిక, సదా మీ సేవలో చిత్రంలో శ్రియా..ఇలా నా హీరోయిన్ల క్యారెక్టర్స్ బాగుంటాయని అంతా చెబుతారు. ఈ చిత్రంలోనూ ఆ ప్రయత్నాన్ని కొనసాగించాను. ఈ సినిమాలో అరుంధతి పాత్రలో రిచా పనై కనిపిస్తుంది. తనకు నచ్చిన లైఫ్ స్టైల్ లో జీవించే అమ్మాయి తను. స్వతంత్ర భావాలు గల యువతి. ఇప్పటిదాకా రిచా సాఫ్ట్ గర్ల్ క్యారెక్టర్స్ చేసింది. అయితే ఇందులో వైబ్రెంట్ క్యారెక్టర్ లో ఆమెను చూపిస్తే కొత్తగా ఉంటుందని అనిపించింది. అలాగే అర్శిణ్ కూడా తొలిసారి తెలుగు సినిమా చేస్తున్నా, బాగా నటించింది. రాజసం మన పుట్టుకతో వస్తుందని చెప్పే పాత్ర తనది. రాజకీయ నేపథ్య కుటుంబం నుంచి వచ్చిన అమ్మాయిగా నైనా కనిపిస్తుంది. సాయి రోనక్ తన కెరీర్ లో బెస్ట్ పర్మార్మెన్స్ ఇచ్చాడు. బాబా భాస్కర్ ది కీలక పాత్ర. సర్కిల్ థ్రిల్లర్ జానర్ లో ఓ మంచి అనుభూతిని పంచే సినిమా అవుతుంది. అన్నారు.

నటుడు బాబా భాస్కర్ మాట్లాడుతూ - మిగతా దర్శకులు నటుడిగా నన్ను ఒకలా చూస్తే...నీలకంఠ గారు నాలోని వైల్డ్ యాంగిల్ చూపిస్తున్నారు. నాతో ఈ చిత్రంలో కత్తి పట్టించారు. ఈ సినిమాలో నటించడం ఒక బ్యూటిఫుల్ ఎక్స్‌పిరియన్స్. అందరు నటీనటులు బాగా చేశారు. మ్యూజిక్ బాగా వచ్చింది.

హీరో సాయి రోనక్ మాట్లాడుతూ - ఎవరి సపోర్ట్ లేకుండా ఇప్పటిదాకా కెరీర్ సాగిస్తున్నాను. ఈ సినిమాలో నటుడిగా నా బెస్ట్ ఇచ్చాను. దర్శకుడు నీలకంఠ గారితో పనిచేయడం గొప్ప ఎక్స్‌పిరియన్స్ గా భావిస్తున్నా. ఆయనతో వర్క్ చేయడం ఒక ఛాలెంజ్. అయితే సవాళ్లు స్వీకరిస్తేనే నటుడిగా ఎదుగుతాం. అలా ఈ సినిమా షూటింగ్ ప్రతి రోజూ ఎంజాయ్ చేశాను. ఈ చిత్రంలో ముగ్గురు నాయికలు ఉన్నారు. వారికి డిఫరెంట్ రోల్స్ ఇచ్చారు. అలాగే నా యాంటీ హీరో బాబా భాస్కర్. నిజానికి ఈ చిత్రంలో నాతో పాటు తను కూడా ఒక హీరోనే. మేమిద్దరం షూటింగ్ టైమ్ లో మంచి ఫ్రెండ్స్ అయ్యాం. ఒక మంచి చిత్రమిది మీ సపోర్ట్ కావాలని కోరుకుంటున్నా. అన్నారు.హీరోయిన్ రిచా పనై మాట్లాడుతూ - నీలకంఠ గారు కథ చెప్పినప్పుడు ఇందులోని ప్రిన్సెస్ రోల్ ఇస్తారని ఆశించా. కానీ అరుంధరి పాత్రకు ఎంచుకున్నాను. ఈ అవకాశం నాకు చాలా ప్రత్యేకంగా భావిస్తున్నా. దర్శకుడితో పాటు నిర్మాతలకు థాంక్స్ చెబుతున్నా. జూలై 7న మా సినిమాను థియేటర్ లో చూడండి. అని చెప్పింది

హీరోయిన్ అర్షిణ్ మెహతా మాట్లాడుతూ - నాకు తెలుగు సినిమాలంటే ఇష్టం. తెలుగు సినిమాలు చూస్తున్నప్పుడు నేను ఎప్పుడు ఈ ఇండస్ట్రీలో అడుగుపెడతానా అని అనుకునేదాన్ని. సర్కిల్ సినిమాతో నాకు టాలీవుడ్ లోకి వచ్చే అవకాశం దక్కింది. ఈ సినిమాలో నటించేందుకు సపోర్ట్ చేసిన ప్రతి టీమ్ మెంబర్ కు థాంక్స్. అని చెప్పింది.

నిర్మాత శరత్ చంద్ర మాట్లాడుతూ - కథ విన్నప్పటి నుంచి ఇదొక డిఫరెంట్ మూవీ అవుతుందని నమ్మాం. అదే నమ్మకంతో సినిమాను ఎక్కడా రాజీ పడకుండా నిర్మించాం. జూలై 7న మీ ముందుకు వస్తోంది. చూసి ఆదరిస్తారని కోరుకుంటున్నాం. అన్నారు. ఈ కార్యక్రమంలో ఇతర చిత్రబృందం పాల్గొన్నారు.

Printed, Published & Owned by K.Umadevi And Printed at Varadhi Publications,D.No:5-1-24/66 Lakshmipuram, Hindupur-515201,Sri Satya Sai District, Andhrapradesh.Published at D.No:5-1-24/66 Lakshmipuram, Hindupur-515201,Sri Satya Sai District, Andhrapradesh. EDITOR :K.Umadevi ,
e mail ID : b.nagaseshu47@gmail.com cell No:9985509053 RNI/APTEL/2021/80950